

స్వాతంత్ర్యం అనేది ఓ కనిపించని మహా అదృష్టం..
అది లేనప్పుడు గాని దాని విలువ తెలియదు
- రవీంద్ర నాథ్ ఠాగూర్

REGD NO : APTEL 16144

# జనస్వరం

పవర్

అక్షరమే ఆయుధం

www.janaswaram.com

**పాఠకులకు విజ్ఞప్తి**

జనస్వరం న్యూస్ తెలుగు వారపత్రిక ద్వారా తక్కువ ఖర్చుతో పుట్టినరోజు శుభాకాంక్షలతో పాటు అన్ని కార్యక్రమాలకు ప్రకటనలకు సంప్రదించండి.

మా మెయిల్ ఐడీ : janaswaramnews@gmail.com

మొబైల్ నెంబర్ : 9642067900

సంపుటి : 1 | సంచిక : 108 | ఎడిటర్ : నరేష్ సాకే | వార సంచిక : (21-08-2022) | పేజీలు : 8

# ఆయన రాష్ట్రానికి ముఖ్యమంత్రి కాదు... వైసీపీకే ముఖ్యమంత్రి

- వైసీపీ ముఖ్యమంత్రిని నిలువెల్లా ఆధిపత్య ధోరణి
- మీది అహంకారం అహంభావం.. మాది అస్తిత్వం ఆత్మాభిమానం
- కష్టపడి బతకడానికి మీ దగ్గర చేతులు కట్టుకోవాలా?
- పద్యం పుట్టిన నేలపై మద్యం ప్రవహింప చేస్తున్నారు.
- రాష్ట్రంలో అంతులేని చీప్ లిక్కర్ మరణాలు
- అధికారం రాని కులాలకు అండగా నిలబడతాం. .
- కులాలపై సామాజిక వైద్యుడిగా మాట్లాడుతూనే ఉంటాను
- ఆర్థికంగా వెనుకబడిన అగ్రవర్ణాలకు బాసటగా నిలుస్తాం.
- కేంద్రం నిధులకు మ్యాచింగ్ గ్రాంట్లు ఇవ్వని రాష్ట్ర ప్రభుత్వం
- ఉమ్మడి కడప జిల్లా సిద్ధవటంలో జనసేన కౌలు రైతుల భరోసా యాత్ర సభలో జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్
- 119 మంది కౌలు రైతుల కుటుంబాలకు రూ. లక్ష రూపాయల చెక్కులు అందజేత

**ఉమ్మడి కడప జిల్లా, (జనస్వరం) :** ఆత్మహత్య చేసుకున్న కౌలు రైతులను ఆదుకునేందుకు జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ చేపట్టిన కౌలు రైతు భరోసా యాత్రలో భాగంగా శనివారం ఉమ్మడి కర్నూలు జిల్లాలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధిపత్యం, అహంకారం కలగలిపిన వైసీపీ నాయకుడు ప్రతి ఒక్కరూ తన ముందు అణిగి మణిగి ఉండాలని కలలు కంటున్నాడు. ఆత్మగౌరవం చంపుకొని నేను ఎప్పుడూ ఏ పని చేయను. కిందిస్థాయి చిరు వ్యాపారి మురళి దగ్గర నుంచి, మెగాస్టార్‌గా పిలుచుకునే చిరంజీవి వరకూ వైసీపీ నాయకుడి అహంభావానికి గురైన వారే. చిరంజీవి లాంటి వ్యక్తి నమస్కారంపెడితే కనీసం నమస్కారం కూడా పెట్టని వ్యక్తి వైసీపీ నాయకుడు, మరి అలాంటి వ్యక్తి సామాన్యులకు ఎలాంటి గౌరవం ఇస్తాడో ప్రజలే అర్థం చేసుకోవాలని జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ అన్నారు. కష్టపడి బతకడానికి కూడా మీకు నమస్కారాలు పెట్టాలి అంటే మా ఆత్మగౌరవం ఒప్పుకోవడం లేదు.. వంగి వంగి దండాలు పెట్టి బతకాలి అంటే మా అస్తిత్వమే దెబ్బ తినే పరిస్థితి ఏర్పడుతుంది.. అందుకే భీమా నాయక్ లాంటి సినిమాను సైతం వదిలేశాను అని చెప్పారు. సాగు అప్పులు తీర్చలేక బలవన్మరణానికి పాల్పడిన 119 మంది కౌలు రైతు కుటుంబాలకు పవన్ కళ్యాణ్ లక్ష రూపాయలు చొప్పున ప్రతి కుటుంబానికి ఆర్థిక సాయం చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయితే ఇతరుల ఆత్మ గౌరవం దెబ్బతీయడానికి మీరెవరు..? మీకేమైనా కొమ్ములు ఉంటాయా.. దిగొచ్చారా? ఆయన రాష్ట్రానికి ముఖ్యమంత్రి కాదు.. వైసీపీకే ముఖ్యమంత్రి.

**ఎన్ని అడ్డంకులు సృష్టించినా ప్రయాణం ఆగదు**

మురళి అనే తిరుపతికి చెందిన జనసైనికుడు తిరుమల కొండ మీద చిన్న దుకాణం పెట్టుకుంటే జనసేన పార్టీలో ఉన్నాడనే కారణంతో అతన్ని వైసీపీ నాయకులు విసిగించి వేధించారు. చివరకు వైసీపీలోకి తీసుకువెళ్లారు. ఆ పార్టీలోకి వెళ్లినా ఎంతో కాలం ఉండలేక మురళి ఇటీవల మళ్ళీ జనసేన పార్టీలోకి వచ్చి ఇటీవల మంగళగిరిలో నన్ను కలిశాడు. వైసీపీ నాయకులు చేసిన దౌర్జన్యాలు వివరించి విలపించాడు. అలాగే ఒకప్పుడు ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి అభ్యర్థిగా పోటీపడి కోట్లాదిమంది అభిమాన కథనాయకుడిగా పేరొందిన చిరంజీవిని సైతం అవమానించేలా వైసీపీ ముఖ్యమంత్రి ప్రవర్తించారు. వారికి ఎవరైనా ఒకటే. వైసీపీ నాయకుడు ముందు చేతులు కట్టుకొని నిలబడాలనే దర్పం. అలా కాకుంటే తట్టుకోలేరు. నేను దెబ్బలు తినడానికి వచ్చాను. తల వంచేది లేదు. ఎంత తొక్కితే అంత బంతిలా లేస్తాను. మీ బెదిరిం పులకు, దౌర్జన్యాలకు లొంగే వ్యక్తిని కాదు. నా ఆత్మాభిమానం. ఎప్పటికీ చంపుకోను కచ్చితంగా ఒక మార్పు కోసం బలమైన సంకల్పంతో రాజకీయాల్లోకి వచ్చిన వాడిని. కచ్చితంగా అది సాధించే వరకు నా ప్రయాణం ఎన్ని అడ్డంకులు వచ్చినా ఆగదు.



**పద్యం పుట్టిన చోట మద్యం పారిస్తున్నారు.**

అల్లసాని పెద్దన వంటి వారు రాయలసీమ ప్రాంతంలో మొదట పద్యం రాశారు. ఇదొక విజ్ఞాన భూమి. సరస్వతి నడయాడిన నేల. తెలుగు నదనం పుట్టిన గొప్ప ప్రాంతం, ఇలాంటి అద్భుతమైన ప్రాంతంలో వైసీపీ నాయకుడు మద్యం సారిస్తున్నాడు. చీప్ లిక్కర్ తో ప్రజల ప్రాణాలతో ఆటలాడుకుంటున్నాడు. ఇటీవల నన్ను కలిసిన రాయలసీమ ప్రాంతానికి చెందిన ఓ యువకుడు సర్కారు అమ్ముతున్న చీప్ లిక్కర్ వల్ల తన తండ్రి ఆరోగ్యం పాడవుతోందని, హానికరమైన మద్యం వల్ల చాలామంది ప్రాణాలు పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశాడు. దీని మీద నన్ను స్పందించాలని కోరాడు. రాష్ట్రం మొత్తం నకిలీ మద్యానికి కేరాఫ్ అడ్రస్‌గా మార్చేశారు. రాష్ట్రంలో లెక్కలేనన్ని మద్యం మరణాలు సంభవిస్తున్నాయి. దీనికి అడ్డుకట్ట వేసే నాధుడే లేడు.

**ఆది భిక్షువుడే అన్నం పెట్టిన నేల**

రాయలసీమ ప్రాంతం అదిచికువు అయిన శివుడికి అన్నం పెట్టిన నెలగా అల్లసాని పెద్దన వర్ణిస్తారు. అత్యంత సుబి క్షంగా ఉంటూ అన్ని పంటలతో కలకలాడే రాయలసీమ ప్రస్తుతం రైతు కన్నీటితో నిండిపోయింది. రైతుకు సాయం చేయాల్సిన ప్రభుత్వాలు వారి ఆత్మహత్యలను సైతం అవహేళన చేస్తున్నాయి. ముఖ్యమంత్రి సొంత జిల్లాలోనే గత **వివరాలు 4 లో ...**

# వ్యవసాయం అంటే ఈ ముఖ్యమంత్రికి తెలియదు

- స్వప్రయోజనాల కోసం సీమను వాడుకుంటున్నారు.
- మూడున్నరేళ్లలో కడప జిల్లాలో 187 మంది కౌలు రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. లి సీఎం సొంత నియోజకవర్గం పులివెందులలో 45 మంది బలవన్మరణాలకు పాల్పడ్డారు.
- కౌలు రైతు భరోసా యాత్రకు వెళ్లనీయకుండా రైతుల కుటుంబాలను బెదిరించారు.
- ముఖ్యమంత్రికి దమ్ముంటే సొంత నిధులతో రైతు కుటుంబాలను ఆదుకోవాలి

**ఉమ్మడి కడప జిల్లా (జనస్వరం) :** సిద్ధవటం రచ్చబండ కార్యక్రమంలో జగన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక రాష్ట్రంలో దాదాపు 3 వేల మంది కౌలు రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి జిల్లా అయిన కడపలో 187 మంది బలవన్మరణాలకు పాల్పడితే... సొంత నియోజకవర్గమైన పులివెందులలో 45 మంది ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. కడప జిల్లాలో 187 మంది కౌలు రైతులు చనిపోయినట్లు సొంత పేపర్ అయినా సాక్షి న్యూస్



పేపర్‌లో ప్రచురించారని గుర్తు చేశారు. జనసేన కౌలు రైతు భరోసా యాత్రలో భాగంగా శనివారం సిద్ధవటంలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ "కడప జిల్లా నుంచి ఒక శాసనసభ్యుడు ముఖ్యమంత్రి అయ్యాడని ఈ ప్రాంత ప్రజలు సంతోషపడి ఉంటారు. జగన్ ముఖ్యమంత్రి అయితే ఈ ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందుతుంది, సస్యశ్యామలంగా మారుతుందని ఇక్కడి ప్రజలు ఆశపడ్డారు. కానీ జగన్ ముఖ్యమంత్రి అయ్యాక వ్యవసాయ రంగానికి కనీస తోడ్పాటు అందించలేకపోయారు.

**బంధువులకే కౌలు రైతు కార్డులు ఇచ్చుకున్నారు**

వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాలన ఎలా ఉండేది... **వివరాలు 4 లో ...**



# మహిళల రక్షణ - వైసీపీ అసమర్ధ పాలన

“ఆంధ్ర రాష్ట్రంలో ఆడపిల్లలపై వరుస అత్యాచారాలకు కారణాలు, ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు” మన ఆంధ్రప్రదేశ్‌లో వరుస అత్యాచారాలకు కారణాలేంటి? అన్నెం పున్నెం ఎరుగని పసిపిల్లల నుండి మహిళల దాకా, మృగాళ్ల బారిన పడడానికి కారణాలేంటీ? ఈ అత్యాచార ఘటనలను అరికట్టలేమా? ఈ ఆకృత్యాలను అరికట్టడానికి ప్రభుత్వం చేపట్టిన చర్యలు, ప్రభుత్వ చిత్తశుద్ధి ఎంత ఉందో మనం ఒకసారి పున:పరిశీలన చేద్దాం.

చంద్రబాబు పాలనలో జరిగిన “కాల్ మనీ, సెక్స్ రాకెట్” అఘాయిత్యాలతో విసిగి వేసారి ఉన్న ప్రజలు, మహిళలపై జరిగిన దాడులను sugali preethi case అరికట్టడంలో చంద్రబాబు ప్రభుత్వ వైఖరి కూడా సరిగ్గా లేదనీ, వారికున్న బలమైన మీడియా వల్ల, ఆడపిల్లలపై జరిగే అత్యాచారాలు బయట ప్రపంచానికి తెలియకుండా మ్యానేజ్ చేస్తారని, సుగాలి ప్రీతి అనే చిన్న పిల్లపై జరిగిన క్రూరమైన ఉదంతంతో ఆంధ్రా ప్రజలకు తెలిసి వచ్చింది. అందుకే సమర్ధుడు అనుకొన్న అసమర్ధ చంద్రబాబుకి బై బై చెప్పి, పవన్ ఉన్నత ఆశయాన్ని అర్థం చేసుకోలేక, తమ బతుకులు బుగ్గి చేసే మద్యాన్ని ఆంధ్రాలో నిషేదిస్తామని చెప్పిన జగన్‌కి ఊరు వాడలో, పల్లె పల్లెల్లో ఉన్న ప్రజలు, ముఖ్యంగా మహిళలు అఖండ విజయం అందించారు. మాజీ హోమ్ మంత్రిగా సుచరిత రావడంతో, మహిళలపై అఘాయిత్యాలు తగ్గుతాయని అనుకొన్న ప్రజలకు అది కేవలం భ్రమేనని తొందర్లోనే తెలిసి వచ్చింది. సుగాలి ప్రీతి తల్లికి ఇచ్చిన మాటను కూడా జగన్ ప్రభుత్వం నిలబెట్టుకోలేక పోయింది. తాను చంద్రబాబు లాగానే, మహిళలపై జరిగిన, జరిగే అఘాయిత్యాలను చూసి చూడనట్లు ఊరుకుంటానని సుగాలి ప్రీతి కేసు మూడేళ్లుగా నాన్చుతున్న జగన్ గారి అసమర్థ ప్రభుత్వాన్ని చూస్తే చెప్పొచ్చు.

నిజం చెప్పాలంటే ఆడపిల్లలపై జరిగే అఘాయిత్యాలు, 2018తో పోల్చితే, 2019లో మన రాష్ట్రంలో, మహిళలపై అకృత్యాలు 7 పైగా పెరిగాయని, National Crimes Records Bueuro చెబుతోంది. అంటే జగన్ ప్రభుత్వం మహిళల రక్షణ గురించి ఎలాంటి ప్రత్యేక శ్రద్ధ తీసుకోలేదని తేల్చి చెబుతోంది. sugali preethi case “నేనున్నా నేను విన్నా” అంటూ పెయిడ్ కార్యకర్తలతో ఒక ఊత పదం జనాల్లోకి వదిలి, “సంపూర్ణ మద్యపాన నిషేధం” చేస్తానని, తద్వారా అక్కచెళ్ళమ్మల ఇంట్లో ఆనందం చూపిస్తానన్నారు. అధికారంలోకి రాగానే, బెల్టు షాపులు మాత్రమే మూయించి, మద్యం అమ్మకాలు తమ చేతుల్లోకి తీసుకుని, పిచ్చి పిచ్చి బ్రాండ్లను ఆంధ్రా యావత్తూ అమల్లోకి తెచ్చి, తాను చెప్పేది వేరే, చేసేది వేరే అంటూ ఫక్తు రాజకీయ నాయకుడి అవలక్షణాన్ని రాష్ట్ర ప్రజలకు సిగ్గులేకుండా చూపించారు. రాష్ట్రంలో, మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలకు గల ముఖ్య కారణం జగన్ ప్రభుత్వం. తన బినామీల ద్వారా అమ్ముతున్న బూమ్ బూమ్ లాంటి పిచ్చి బ్రాండ్ల వల్లనే అని భోగట్టా! ఇలాంటి బ్రాండ్లు తాగి, ఆ మత్తులో కన్నూ మిన్నూ కానకుండా ఆడపిల్లలపై మందు రాయుళ్లు చేసే అత్యాచారాలకు జగన్ గారి ప్రభుత్వానిదే పూర్తి భాధ్యత అని నిర్ద్వంద్వంగా చెప్పొచ్చు. దీనికి ఉదాహరణగా కృష్ణా నది ఒడ్డున ఒక జంట మీద జరిగిన దాడి. ఆ దంపతులలో కాబోయే భర్తను దారుణంగా కొట్టి, మహిళపై మద్యం మత్తులో ఇద్దరు దుండగులు చేసిన అత్యాచార ఘటన. ఆ ఇద్దరిలో ఒక నిందితుడ్ని ఇప్పటిదాకా పట్టుకోలేక పోవడం జగన్ ప్రభుత్వ అసమర్ధతకు మచ్చుతునక.

రెండు తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా, యావత్ భారత దేశాన్ని నిర్భయ ఘటన మాదిరిగానే జరిగిన “దిశ” ఘటన విస్మయ పరచింది. ఎన్కౌంటర్ ద్వారా తాత్కాలిక పరిష్కారం మాత్రమే చూపించింది. తెలంగాణా రాష్ట్రంలో జరిగిన ఈ దారుణ ఘటన, తన సొంత సోదరికి జరిగినట్టుగా బిల్డప్ ఇచ్చి, చలించి పోయిన(ట్టు) సీయం జగన్, ఆవేశంతో, ఆంధ్రప్రదేశ్ క్రిమినల్ లా (సవరణ) చట్టం-2019: ‘ఏపీ ‘దిశ’ యాక్ట్ పేరుతో అసెంబ్లీలో “దిశ” చట్టాన్ని తెచ్చారు. ఇది ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో ఆమోదం పొంది రెండేళ్లు కావస్తోంది. మరి ఎంతమందికి న్యాయం జరిగింది? దిశా చట్టంలో ఏం చెప్పారు?

“దిశా చట్టం” ఈ చట్టంలో అతి ముఖ్యమైన విషయం, “మహిళలపై లేదా ఆడపిల్లలపై అత్యాచార కేసుల్లో, నేరం జరిగినట్లు నిర్ధారించే ఖచ్చితమైన ఆధారాలు గనుక ఉంటే, రేపిస్టులకు 21 రోజుల్లోపే కోర్టులు మరణశిక్ష విధిస్తాయి” దిశ చట్టం అమలు కోసం రాష్ట్ర స్థాయిలో ఇద్దరు మహిళా అధికారులను నియమించారు. ముఖ్యమైన ప్రాంతాల్లో ప్రత్యేకంగా దిశ పోలీస్ స్టేషన్లు కూడా ఏర్పాటు చేశారు. అప్పటికే ఉన్న మహిళా పోలీస్ స్టేషన్లను దిశ స్టేషన్లుగా తీర్చిదిద్దారు. ప్రత్యేక కోర్టులు కూడా ఏర్పాటు చేస్తామని ఈ చట్టంలో ప్రతిపాదించారు. మహిళలకు సంబంధించిన దాడులు, వేధింపుల కేసుల్లో వారం రోజుల్లో పోలీసుల దర్యాప్తు, ఆ తర్వాతి 14 రోజుల్లో ప్రత్యేక కోర్టు విచారణ ముగించేయాలని ఈ చట్టంలో పేర్కొన్నారు. అంటే, ఈ చట్టం ప్రకారం, అత్యాచార ఘటన జరిగిన 21 రోజుల్లో తీర్పు ఇవ్వాలి. ఈ చట్టంలో లోపాలు ఉన్నాయని, తాము చేసే సూచనలు తప్పకుండా పాటించాలని కేంద్రం ఈ చట్టాన్ని తిరిగి రాష్ట్రానికే వెనక్కు పంపితే, జగన్ ప్రభుత్వం ఇప్పటిదాకా పట్టించుకోలేదు.

“దిశా చట్టం” చేశారు, ఆర్భాటంగా ప్రత్యేక పోలీస్ స్టేషన్లు కూడా ఏర్పాటు చేశారు గానీ, పెరిగిపోతున్న జనాభాకు అనుగుణంగా ఎంతమంది పోలీసులు ఉండాలి, మహిళలపై జరిగే దాడులను అరికట్టేందుకు ఎలాంటి సదుపాయాలు ఉండాలి, ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటుకు ఎన్ని నిధులు అందజేయాలి, పోలీస్ వ్యవస్థను ఎలా ఆధునీకరణ చేయాలి అన్న మాటలే మరిచిపోయారు. మన రాష్ట్రవ్యాప్తంగా దిశ చట్టం ఆమోదించిన తర్వాత, డిసెంబర్ 12, 2019 నుండి ఇప్పటి వరకూ వెయ్యికి పైగా లైంగిక దాడుల కేసులు నమోదయ్యాయి. కానీ ఈ కేసుల్లో నిందితులకు గత చట్టాల ప్రకారమే శిక్షలు పడుతున్నాయి. రెండు మూడు రోజుల క్రితం మాత్రమే ఒక వ్యక్తికి ఉరిశిక్ష విధించారు. ఈ ఘటనలో వీడియో సాక్ష్యాలతో సహా అన్ని ఆధారాలు ఉన్నా కూడా, ఆ వ్యక్తిపై కేసులో తీర్పు ఇవ్వడానికి పట్టిన కాలం ఒక సంవత్సరం. మహిళలపై జరిగే నేరాల్లో, ఆధారాలు ఉన్నా చట్టాల అమల్లో వైసీపీ ప్రభుత్వం ఎంత దారుణంగా

## ఎడిటోరియల్

వెనుకబడి ఉన్నదో చెప్పడానికి ఇదే అతి పెద్ద ఉదాహరణ. చట్టాలు పక్కాగా అమలు చేయాలంటే అందుకు తగ్గ పోలీసుల సంఖ్య కూడా ఉండాలనేది జగన్ గారికి తెలియని విషయమేమీ కాదు.

2020 అక్టోబర్ 21న, పోలీస్ సంస్మరణ సభలో ప్రతీ ఏడాది ఆరువేల మంది పోలీసులను రిక్రూట్మెంట్ చేసి, పోలీసులపై పనిభారం తగ్గిస్తామని చెప్పిన సీయం జగన్, మూడేళ్లలో ఒక్క పోలీస్ రిక్రూట్మెంట్ కూడా ప్రకటించకుండా అటు నిరుద్యోగుల్లో తీవ్ర అసంతృప్తి రగిలించి, ఇటు శాంతి భద్రతలను పాటించే పోలీసులపై తీవ్ర పెనుభారం మోపారు. sugaali preethi case రోజుకొక ఘటన నుండి పూటకో అత్యాచార ఘటన వినాల్సిన దౌర్భాగ్యంలోకి ప్రజలను నెట్టేశారు. పోలీసుల వైఫల్యానికి ప్రధాన కారణం పాలకులే అనీ గట్టిగా చెప్పొచ్చు. మొన్న విజయవాడలో జరిగిన అత్యాచార ఘటన, రేపల్లె రైల్వే స్టేషన్లో జరిగిన మరో సామూహిక అత్యాచార ఘటన ఇందుకు ఉదాహరణ. మతిస్థిమితం లేని తన కూతురు కనిపించడం లేదనీ పోలీసులకు కంప్లైంట్ ఇచ్చిన ఒక తండ్రిని ఎంత మాత్రమూ పట్టించుకోలేదు అక్కడి స్టేషన్ పోలీసులు. మానవ మృగాల కోరల్లో చిక్కిన ఆ కూతురును తండ్రే వెతికి పట్టుకొని కాపాడుకొని, మృగాడిని పోలీసులకు అప్పగించారు అంటే, ఎంత తీవ్రమైన నిర్లక్ష్యం, భాధ్యతా రాహిత్యం లోపోలీసు వ్యవస్థ ఉందో అర్థం చేసుకోవచ్చు.

ఇలాంటి ఘటనలు జరుగుతూనే ఉంటాయని అంతకన్నా ఎక్కువ భాద్యతారాహిత్యంతో మన మరో మహిళా హోమ్ మంత్రి వనిత పబ్లిగ్గా శెలవియ్యడం, ఆంధ్రా ప్రజలు చేసుకున్న దౌర్భాగ్యం! అత్యాచార భాదితులకు సుమారు 120 కోట్లు పరిహారం కింద చెల్లించామని హోమ్ మంత్రి గొప్పగా చెప్పుకోవడం, మహిళా లోకానికి తీవ్ర అవమానం, దారుణాతి దారుణం! చేతగాని వైసీపీ ప్రభుత్వ పాలనలో, ఆంధ్రాలో రాష్ట్రంలో పెరుగుతున్న అత్యాచారాల కట్టడికి పోలీసు ఉన్నతాధికారులే ప్రత్యేక శ్రద్ధ చూపాలని, గౌరవ హైకోర్టు వారు, మహిళలపై జరుగుతున్న దాడులు, అత్యాచారాలను సుమోటోగా తీసుకోవాలనీ, జనసేనపార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఒక గొప్ప సూచన ఇచ్చారు. మానవతా దృక్పథంతో ఈ సూచన అమలు చేస్తే, మహిళలపై జరిగే అత్యాచారాలు కొంతవరకైనా అరికట్టవచ్చు. మాజీ మంత్రి అవంతి నుండీ తాజా మంత్రి అంబటి వరకూ మహిళల పట్ల వారి నైజం సోషల్ మీడియాలో ఉన్న ప్రతీ ఒక్కరికీ తెలుసు. ఇలాటి వారికి ఉన్నత పదవులిచ్చి, వారికి పోలీసులను శాసించే స్థాయికి తెచ్చిన జగన్ నాయకత్వంలో మహిళల కు రక్షణ దొరుకుతుంది అనుకోవడం మూర?త్వమే అవుతుంది. అందుకే పాలన మారాలి. “తప్పు చేస్తే తన తలైనా తెగి పడాలి” అనే పవన్ కల్యాణ్ ధీరోదాత్త నాయకత్వం రావాలి. “యత్ర నార్యస్తు పూజ్యంతే రమంతే తత్ర దేవతా యత్రైతాస్తు న పూజ్యంతే సర్వాస్తత్రఫలా: క్రియా:” అంటూ పద్యాల్లో మాత్రమే ఆడవారిని పూజించే రోజులు చుడాల్సి వస్తుంది. మృగాళ్ల చేతుల్లో బలైపోయిన సుగాలి ప్రీతి లాంటి ఆడపిల్లలకు న్యాయం చెయ్యాలి అంటూ దశాబ్దాల పాటు పోరాడుతూనే ఉండాల్సి వస్తుంది.




#Written By
ట్విట్టర్ ఐడి :
@MaheshJSP

# ప్రతి ఇంట్లోనూ సమస్యలే



- పవనన్న ప్రజాబాటలో
కేతంరెడ్డి వినోద్ రెడ్డి

**నెల్లూరు సిటీ, (జనస్వరం) :** నెల్లూరు సిటీ నియోజకవర్గంలో జనసేనపార్టీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న పవనన్న ప్రజాబాట నిర్విరామంగా 89వ రోజున 51వ డివిజన్ స్థానిక కపాడిపాళెం లోని తెలుగు వీధి ప్రాంతంలో నిర్వహించారు. ఇక్కడ ప్రతి ఇంటికి తిరిగిన కేతంరెడ్డి ప్రజల సమస్యలను విని అండగా ఉంటూ పరిష్కారం దిశగా పోరాడతామని భరోసా కల్పిం చారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ నెల్లూరు సిటీ కపాడిపాళెంలో సమస్య లు లేని ఇల్లు తమకు కనిపించడం లేదన్నారు. ఒక ఇంట్లో రేషన్ కార్డు తొలగించి ఉంటే, మరొక ఇంట్లో పింఛన్ తొలగించి ఉన్నారని, అనేక ఇళ్ళలో మద్యం మహమ్మారి తీవ్ర సమస్యగా మారిందని, ఏరోజుకారోజు కష్టం చేసుకుని బ్రతికే శ్రమైక జీవుల పరిస్థితులు అధ్వాన్నంగా తయారైనాయని తెలిపారు. ఉచితాల పేరుతో రాష్ట్ర ప్రభుత్వం పంచుతున్న డబ్బు అర్హులైన నిరుపేదలకు అందకుండా దారి తప్పుతోందని, అడ్డగోలు నిబంధనలు పెట్టి పలువురిని పథకాలకు దూరం చేసారని మండిపడ్డారు. ఈ ప్రాంతంలో పారిశుద్ధ్య నిర్వహణ కూడా అధ్వాన్నంగా ఉందని, మునిసిపల్ అధికారులు దృష్టి పెట్టి పరిస్థితులు మెరుగుపరచాలని కోరారు. ప్రజలందరూ పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నారని, ఆ దిశగా ఎన్నికలు ఎప్పుడు జరిగినా నెల్లూరు సిటీ నియోజకవర్గంలో ఎగిరేది జనసేనపార్టీ జెండానే అని, పవనన్న ప్రభుత్వంలో నగరాన్ని సమగ్రంగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తి ఆధ్వర్యంలో KNOW MY CONSTITUENCY



**శ్రీకాళహస్తి, (జనస్వరం) :** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ప్రజా సమస్యల పరిష్కార దిశగా, పార్టీ బలోపేతం దిశగా నియోజకవర్గ ఇంఛార్జ్ వినుత కోటా ప్రారంభించిన KNOW MY CONSTITUENCY కార్యక్రమంలో భాగంగా రేణిగుంట మండలం, కరకంబాడి పంచాయతీలోని కరకంబాడీ కాలనీలో పర్యటించి ఇంటిటికి వెళ్లి ప్రజలతో మాట్లాడి, సమస్యలను తెలుసుకున్నారు. ప్రధానంగా డ్రైనేజీ కాలువలు, పారిశుధ్యం సమస్య, సీసీ రోడ్లు లేవు, స్ట్రీట్ లైట్లు తదితర సమస్యలను కాలనీ వాసులు వినుతకి తెలియజేశారు. ఈ సమ స్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కారం కొరకు జనసేన పార్టీ కృషి చేస్తుందని వినుత ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు భాగ్య లక్ష్మి, త్యాగరాజులు, పార్థసారథి, బాలాజీ, మోహన్, జనసై నికులు తిలక్, సాయి చందు, రూపేష్, గోపి, కిరణ్, మురుగ, రాజు, లోకేష్, శీను, శివ, బాబు, శంకర్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## లావేరు మండలంలో పర్యటించిన జనసేన నాయకురాలు కాంతిశ్రీ



**లావేరు, (జనస్వరం) :** ఎచ్చెర్ల నియోజకవర్గం, లావేరు మండలం, కొత్తకోట పంచాయతీలోని జనసేన పార్టీ కుటుంబ సభ్యులు రీసు, మురళి రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. అలాగే అప్పారావు, ఆదినారాయణ, గురువ మ్మ కుటుంబ సభ్యులు అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న ఎచ్చెర్ల నియోజకవర్గ జనసేన నాయకురాలు కాంతిశ్రీ వారి కుటుంబాలను పరామర్శించి, ధైర్యం చెప్పి, వాళ్ళు పడుతున్న ఇబ్బందులు తెలుసుకొని, వారికి జనసేనపార్టీ ఎప్పుడు అండగా ఉంటుంది అని తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో లావేరు మండల జనసైనికులు బార్నాల దుర్గారావు, కాకర్ల బాబాజీ, పవన్ కళ్యాణ్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జనసైనికుడు కుటుంబాన్ని ఆదుకున్న జనసేన నాయకులు బోడపాటి శివదత్



**రాయవరం, (జనస్వరం) :** ఎస్ రాయవరం మండలం గుర్రాజు పేట పంచాయతీలో ఉన్న జనసైనికుడు అండిబోయిన నూకరాజు ఈ మధ్య ప్రమాదానికి గురయ్యారు. సుమారు సంవత్సరం పాటు పూర్తిగా మంచానికే పరిమి తం అవ్వాల్సిన పరిస్థితి ఏర్ప డింది. ఈ విషయం తెలుసుకున్న దొండవాక నాయకులు పిక్కి గోవిందు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివదత్ తెలియ పరచిన వెంటనే శివదత్ స్పందించి నక్కపల్లి, ఎస్ రాయవరం మండలాల జన సేన కార్యకర్తలు, గుర్రాజు పేట జనసైనికుల సమక్షంలో ఆ కుటుంబానికి 25 కేజీల బియ్యం, నూనె, పప్పులు, పంచదార, పలు నిత్యావసర సరుకులతో పాటు కొంత నగదు సహాయాన్ని కూడా అందించారు. కురందాసు అప్పలరాజు, పిక్కి స్వామి, కోదండరాం, పప్పల శివ, గణేష్, జ్యోతి కుమార్, వరహాల బాబు, అల్లాడ రమణ, రాజు, తోట అప్పారావు, నాగేశ్వరరావు, శివాజి, జగదీష్, రాజు సూర్య తదితరులు పాల్గొన్నారు.

## కొత్త జిల్లాలో దివ్యాంగుల సంక్షేమ శాఖ కార్యాలయం ఏర్పాటు చేయాలి



**బాపట్ల, (జనస్వరం) :** జనసేన పార్టీ కార్యాలయంలో దివ్యాంగుల జన సైనికుడు గోగన ఆదిశేషు మాట్లాడుతూ కొత్తగా జిల్లాల ఏర్పాటు చేసి ఐదు నెలలు అయినా కూడా ఎంతవరకు జిల్లా దివ్యాంగుల సంక్షేమ శాఖ కార్యాల యాలు ఏర్పాటు చేయండి రాష్ట్రంలో ఉన్న నా ఒక్క దివ్యాంగుల సంఘాల నాయకులు దివ్యాంగుల అన్నదమ్ములు అక్క చెల్లెలు పెద్దవారు అందరూ కలిసి రాష్ట్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చి దివ్యాంగుల సంక్షేమ శాఖ కార్యాలయాన్ని వెంటనే ఏర్పాటు చేయాలని సీఎం జగన్‌ను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కంది వెంకటరెడ్డి, ఇమ్మడిశెట్టి మురళి కృష్ణ, గంటనా మనసు రావు, దేవరెడ్డి శ్రీనివాసరావు, వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

# టమోటా రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి

### కళ్యాణదుర్గం జనసేన నాయకులు

**కళ్యాణదుర్గం, (జనస్వరం) :** అనంతపురం జిల్లా కళ్యాణదుర్గంలో జనసేనపార్టీ నాయకుల ఆధ్వర్యంలో టమోటా రైతులు దగ్గరికి వెళ్లి మాట్లాడటం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనంతపురం జిల్లాలో 15 వేలు హెక్టార్లో టమోటాను పండించారు. వేల మంది రైతులు మూడు నెలలు కష్టపడి పండించిన పంటను గిట్టుబాటు ధర లేక రోడ్డు పక్కన పారవేస్తూ ఉన్నారు. 2017 సంవత్సరంలో పాదయాత్రలో జగన్మోహన్ రెడ్డి 3000 కోట్ల రూపాయలతో ధరలు స్థిరీకరణ నిధి ఏర్పాటు చేసి రాయలసీమ ప్రాంతంలో శీతల గిడ్డంగులు ఏర్పాటు చేస్తామని, ఆహార శుద్ధి విభాగం కింద జ్యూస్ తయారు చేసే పరిశ్రమ ఏర్పాటు చేస్తామని హామీలు ఇచ్చి పూర్తిగా మర్చిపోయారు. టమోటా రైతులకు కోత కోయడానికి కూలీలకు కూడా డబ్బులు చెల్లించలేక వ్యవసాయ పొలంలో అలాగే టమోటా పంటను వదిలేస్తున్నారు. ప్రభుత్వం టమోటా ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేయాలని జనసేనపార్టీ తరపున డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఏర్పాటు చేయలేని పక్షంలో జనసేన ప్రభుత్వం రాగానే టమోటా జామ్, టమోటా కూరగాయ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాట్లు చేస్తా మని రైతులకు తెలియజేశారు. జై కిసాన్, రైతే రాజు, రైతే దేశానికి వెన్నెముక అనే మాటలు పేపర్ల వరకే పరిమితం అయ్యాయి. కచ్చితంగా జనసేన పార్టీ రైతులకు అండగా ఉంటుందని అనంతపురం జిల్లా జనసేన పార్టీ జాయింట్ సెక్రెటరీ బాల్యం రాజేష్, జనసేన వీర మహిళా షేక్ తార, జాకీర్ వంశీ, శ్రీ హర్ష, ముక్కన్న రైతులకు తెలియజేశారు.



## నారీస్వరం

# జనసేన - జనం పక్షమే

సామాన్యులు రాజకీయ రంగాన తమ పాత్ర పోషిం చాలి, యువ తరం నుండి కొత్త తరం నాయకు లను తయారు చేయాలన్న పవన్ కళ్యాణ్ ఆలోచనలు ఫలిస్తున్నాయి. ఎందు కంటే ఆయన సంకల్పంలో లోపం లేదు, ఆయన ఆలోచనలో స్వార్ధం లేదు, ఆయన ఆశయాల్లో మోసం లేదు. నిస్వార్థ ప్రయా ణం కనుకే ఇంత మంది జనసైనికులుగా మారారు ఆయనను అను సరిస్తున్నారు నాయకులుగా ఎదుగుతున్నారు సమస్యల సాధనకు ప్రశ్నించే గళంగా మారి ఇతరుల సమస్యల కోసం పోరాడుతున్నారు. రోజు రోజుకి జనం గుండెల్లో బలాన్ని పెంచుకుంటున్న పార్టీ ఎదుగుదల ప్రత్యర్ధులకు మింగుడు పడని నిజం. ఏ విషయంలో అయినా ఆయనెప్పుడూ ప్రజా పక్షమే, ఆయన ఆలోచనల్లో స్పష్టత పారదర్శకంగానే ఉంటుంది, అర్ధం అయితే అద్భుతం ఆయన మార్గం అర్ధం కాకపోతే ఆ వ్యక్తుల మనో వైకల్యం అనుకోవటమే. విభజన జరిగి సందిగ్ధంలో ఉన్న రాష్ట్రానికి అనుభవజ్ఞులైతే బాగుటుందని రాష్ట్ర శ్రేయస్సు కాంక్షించే నాయకుడిగా రాజకీయ లెక్కలు చూసుకోకుండా రాష్ట్ర స్థాయిలో టిడిపికి, జాతీయ స్థాయిలో బిజెపికి మద్దతుగా నిలబడి గెలుపు కొరకు తనదైన పాత్ర పోషించారు. మద్దతు ఇచ్చాం గెలిపించాం ఏం చేసినా భరిస్తాం అనే ప్రశ్న లేదు జనం కోసం ఎవరైనా ప్రశ్నించటానికి వెనుదీయలేదు, పార్టీ ఆవిర్భావం తర్వాత అనుభవం, తగినంత బలం లేదు అనుకుని ఎన్నిక ల్లో పోటీ చేయకుండా ఆగిపోయారు,అనుభవం ఉన్న వారి కి మద్దతుగా నిలబడి రాష్ట్ర భవిష్యత్తు కోసం నిలబడాలి అనుకు న్నారు స్నేహ హస్తం అందించారే తప్ప తప్పు జరిగితే సమర్ధించ లేదు, పైగా ప్రశ్నించటానికి సంకో చించలేదు. 2014 రాష్ట్ర విభజన జరిగిన విధానం నచ్చలేదని నిస్సకోచంగా తన వాణి వినిపించారు. అదీ తాను మద్దతు ఇచ్చిన కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించ టానికి జంక లేదు ప్రత్యేక హొదా గురించి వాగ్దానం చేసి ప్రత్యేక ప్యాకేజి ఇవ్వటాన్ని పాచి పోయిన లడ్డూలు అని తప్పు పట్టారు. ఊహించని రాష్ట్ర విభజన, ఉప్పెన లా సమస్యల వలయం ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన వారు సమస్యలు పరిష్కారించాలి అంటే సమయం పడుతుంది అని కొంతకాలం కావా లనే మౌనం పాటించారు. అయినా ప్రభుత్వ తీరులో మార్పు లేదు ఎన్నో సమస్యలు, అవినీతి, అక్రమాలు, ఆక్రమణలు సాధారణంగా మారిపోయిన ప్రభుత్వ తీరు ను మౌనం వీడి ఎలుగెత్తి ప్రశ్నించారు. భుక్తి కోసం పోరాడే సామాన్యుల కోసం, సామాన్యుల సమస్యల విముక్తి కోసం, విరక్తి చెంది ఆశక్తులైన జనం కోసం, సామాన్యుని గొంతు తానైకుల మతాల కుళ్లు లేదు, సంప్ర దాయ సంస్కృతిని, పర్యావరణ పరిరక్షణ తన బాటగా చేసుకొని, అక్రమార్కుల పాలిట అంకుశంగా మారాడు. నాడు ప్రజా పోరాట యాత్ర చేపట్టి ప్రభుత్వ విధానాలను ప్రశ్నించారు. ఎన్నో సమస్యలను వెలికి తీశారు, అవసరమైన చోట అండగా నిలిచారు బదు లుగా ప్రభుత్వ అనుకూల మీడియాలను అడ్డం పెట్టు కొని వ్యక్తిగత దూషణ లు, మానసిక దాడులు చేసినా తడబడని నిలువెత్తు శిఖరం ఆయన. ఓటమి తల వంచని, పోరాడే ధీర గుణం వీడకుండా ప్రజా సమస్యల కోసం ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నారు. ఈ ఏడాది చేపట్టిన కౌలు రైతు భరోసా యాత్ర మాత్రం రాజకీయ చరిత్రలో నిలిచిపోయే అనితర సాధ్యమైన ఘట్టం. అవినీతి, దోపిడీ రాజకీయంగా ఉన్న వ్యవస్థ తీరు మార్చేసిన ఘనత పవన్ కళ్యాణ్ గారిదే. ఒక కౌలు రైతు కుటుంబంలో యజమాని ఆకస్మిక మరణం ఎంతటి కుంగుబాటు కు గురి చేస్తుందో అర్ధం చేసుకున్న మనసున్న మహారాజు %=~×% ద్వారా సేకరించిన వివరాల ప్రామాణికంగా 3000 మంది కౌలు రైతులకు భరోసా కల్పించడానికి సంకల్పించి 6 జిల్లాలలో ఈ కార్యక్రమం ద్వారా అనంతపురం జిల్లా - 31, పశ్చిమగోదావరి జిల్లా - 40, కర్నూల్ జిల్లా - 130, ప్రకాశం జిల్లా -73, కడప జిల్లా 187 మందిని గుర్తిస్తే 168 మందికి ఆర్థిక సహాయం అందించారు. మొత్తం 442 కుటుంబాలకు 1 లక్ష రూపాయల ఆర్ధిక సహాయం అందిం చారు. రాజకీయంగా ఆరోపణలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం అయినా మెచ్చుకొని తీరాల్సిన నిస్వార్థ ప్రయత్నం, ప్రభుత్వ కార్యక్రమాలకు పార్టీ రంగులు వాడుకునే ప్రభుత్వం ఒక వైపు, పార్టీ గుర్తు కానీ, జెండా కానీ లేకుండా ఎందరికో ఉపయోగపడే కార్యక్రమం నిర్వహించే జనసేన పార్టీ ఒక వైపు. ఇది జనసేనాని ఆచరణీయమైన ఆలోచన జనం పట్ల ఆయన నిబద్ధత.

**- నారీస్వరం**

# ఆయన రాష్ట్రానికి ముఖ్యమంత్రి కాదు... వైసీపీకే ముఖ్యమంత్రి

(మొదటిపేజీ తరువాయి)

మూడు సంవత్సరాల్లో 190 మంది కౌలు రైతులు ఆత్మ హత్య చేసుకోవడం అత్యంత బాధాకరం. సీమ ప్రాంతం అంటే కక్షలు, ఫ్యాక్షన్ గొడవలుగా నాయకులే చిత్రీకరిం చారు. ఇక్కడున్న అమాయకులను పావులుగా వాడి వారి లో వారికి గొడవలు పెట్టి వారి ఆధిపత్యాన్ని కొనసాగిం చారు. ఇక్కడి ప్రజలు కష్టాన్ని నమ్ముకున్నవారు, అద్భుత మైన ఆలోచన పరులు, నాయకులు తమ స్వార్థం కోసం ప్రజలను ఉపయోగించుకుంటూ పెద్దవారు. అవుతున్నారు తప్పితే, ఇక్కడి ప్రజల బతుకులు ఏ మాత్రం మారలేదు. ఆత్మహత్య చేసుకున్న కౌలు రైతుల కుటుంబాలకు మేము ఇచ్చే లక్ష రూపాయలతో పూర్తిగా సాంత్వన కలుగుతుం దని చెప్పను కానీ... కష్టాల్లో ఉన్న మనిషికి మేమున్నాం అన్న భరోసా మాత్రం దక్కుతుంది.

**సామాజిక వైద్యుడిలా మాట్లాడుతాను**

నేను ఎప్పుడు కులాలు, మతాలు గురించి ఆలోచించను కానీ.. అమెరికాలో జాతుల్లాగా ఆఫ్రికాలో తెగలు మాదిరి మన భారతీయ సమాజంలోనూ కులానికి ప్రముఖ పాత్ర ఉంది. వైసీపీ ముఖ్యమంత్రి రెడ్డి సామాజిక వర్గానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని అంతా అంటున్నారు. అయితే చాలా మంది రెడ్డి సామాజిక వర్గంలోని వారు పేదరికం లోనే మగ్గిపోతున్నారని ఇక్కడకు వచ్చిన రైతు కుటుంబా లను చూస్తే అర్ధమవుతుంది. కడప జిల్లాలో మొత్తం 60 వేల మంది కాలు రైతులు ఉంటే కేవలం 3000 మందికి కౌలు రైతుల కార్డులు ఇవ్వడం వెనుక ప్రభుత్వ ఉద్దేశం ఏంటి..? మైదుకూరు ప్రాంతానికి చెందిన నాగేంద్ర అనే దివ్యాంగుడు తమకు పరిహారం రాలేదని, త్వరలో తమకు సహాయం చేసేందుకు జనసేన పార్టీ నాయకులు వస్తున్నారని వాట్సప్ స్టేటస్ పెడితే అతన్ని. వైసీపీ నాయకులు పిలిచి మరీ బెదిరించారు. ఎందుకు మీకు ఈ భయం..? మీరు సాయం చేయరు మేము చేస్తున్న సహాయం దక్కనివ్వరు.. ఎందుకీ అతి భయం? రాయలసీమలో యువతకు ఉపాధి అవకాశాలు పూర్తిగా సన్నగిలే పరిస్థితి ఏర్పడింది. ఇక్కడకు వచ్చిన ఎంబీఏ చదివిన కామిని అనే యువతికి సైతం ఉద్యోగం రాలేదని ఆవేదన చెందింది. నాగేంద్రకు, కామినికి జనసేన నాయకులు పూర్తిగా అండగా నిలవాలని కోరుకుంటున్నాను.

**అధికారం రాని కులాలకు అండగా ఉంటాం**

రాయలసీమలో 11 శాతం ఉన్న మాదిగలకు, 8 శాతం ఉన్న బోయలకు, కుంటలకు, 20 శాతం వరకు ఉన్న 24 ఉప కులాల బలిజలకు, నాలుగు శాతం వరకు ఉన్న పద్మశాలి, దేవాంగులకు అండగా ఉంటాం. పేదరికంలో ఉండే ముస్లింలకు, దూదేకులకు అండగా నిలబడ తాం. అధికారం దక్కని కులాలకు కచ్చితంగా అండగా నిలబడాలి అన్నదే జనసేన అభిమతం. ఆర్ధికంగా వెనుకబడిన అగ్రకులాల వరకు భుజం కాస్తాం. ఒక ఇంట్లో అన్నా, చెల్లిగా ఉన్న మీకే పడక ఒకరు ఆంధ్రాలో, మరో కరు అధికారం కోసం పాకులాడుతుంటే ఎప్పటికీ అధికారం దక్కని ఇన్ని కులాలకు అధికారంపై తపన ఉండకూడదా..? కులాలను అమ్మడానికి, ఇతర కులాలకు కొమ్ము కాయడానికి



నేను రాజకీయాల్లోకి రాలేదు. ఒక బలమైన సామాజిక మార్పు వచ్చి అన్ని కులాలకు తగిన గౌరవం దక్కాలి అన్నది, సమాజంలో అందరికీ సమన్యాయం జరగాలి అన్నదే నా ఆకాంక్ష. సోషల్ డాక్టర్ గా కులాల గురించి నిత్యం అధ్యయనం చేస్తూ, వారి అభ్యున్నతి గురించి ఎప్పుడూ మాట్లాడుతూనే ఉంటాను. నేనెప్పుడూ ఏ కులాన్ని వర్గ శత్రువుగా ప్రకటించను. ఎక్కడో ఉన్న రష్యా, ఉక్రెయిన్ దేశాల మధ్య యుద్ధం వస్తేనే మన రైతులకు యూరియా ధర అమాంతం పెరిగింది. అలాంటిది కులంలో విభేదాలు వల్ల ఆ సమాజం మొత్తం నష్టపోతుంది. 2018లో రాయలసీమ ప్రాంతంలో నేను పర్యటనకు వస్తున్నప్పుడు కొందరు పెద్దలు నన్ను కలిసి రెడ్డి సామాజిక వర్గాన్ని తగిన విధంగా గుర్తించి సీమ రావాలని కోరారు. రెడ్డి సామాజిక వర్గంలో ఎందరో మహానుభావులు ఉన్నారు. నాకు ఎంతో ఇష్టమైన తరముల నాగిరెడ్డి వంటి వారు కనిపిస్తారు. రెడ్డి సామాజిక వర్గం అంటే నాకు ఎనలేని గౌరవం. వారిలోనూ ఎంతో వెనుకబడిన వారు కనిపిస్తారు. అయితే సుగాలి సామాజిక వర్గాన్ని అందలం ఎక్కిస్తే రెడ్డి సామాజిక వర్గాన్ని కించరించినట్లు, విస్మరించినట్లు కాదు. వారికి అవకాశం కల్పించినట్లు అని రెడ్డి సామాజిక వర్గం పెద్దలు భావించాలి. ఆంధ్రప్రదేశ్లో అధికారం రెడ్డి, కమ్మ సామాజిక వర్గం వరకే రాసి పెట్టి లేదు. అన్ని కులాల వారికి సమ ప్రాధాన్యం దక్కినప్పుడే ఈ రాష్ట్రంలో అందరికీ సమన్యాయం దక్కినట్లు భావిస్తాను. రాజకీయాలు అంటే కొన్ని కులాలకే పరిమితం అంటే అసలు ఒప్పుకోను.

**బాబాయిని చంపిన వారెవరు?**

వైసీపీ నాయకుడు చేస్తున్న పనులు అతని సొంత సామాజిక వర్గం వారిని సైతం ఇబ్బంది పెడుతున్నాయి. అనంతపురంలో జెసీ బ్రదర్స్ దగ్గర నుంచి, మా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధుసూదన్ రెడ్డి వరకు అందర్ని ఇబ్బంది పెడుతున్నాడు. రెడ్డి సామాజిక వర్గ రైతులను ఆదుకోలేకపోతున్నాడు. సొంత బాబాయి ఇంట్లో హత్యకు గురైతే ఇప్పటివరకు క్రిమినల్స్‌ను పట్టుకోలేని అసమర్ధ ప్రభుత్వం ఇది. కులం లేదు... కుటుంబం లేదు... కేవలం వ్యక్తిగత అజెండా మాత్రమే వైసీపీ నాయకుడికి అత్యంత ప్రాధాన్యం. రూల్ ఆఫ్ లా అందరికీ ఒకేలా ఉండాలి కదా?? సుగాలి ప్రీతి చనిపోతే దాని గురించి ఎవరూ మాట్లాడరు. ఐఏఎస్, ఐపీఎస్ లు సైతం మౌనంగా ఉంటారు. ఇప్పటికీ ఆ తల్లి వేదన అర్ధం చేసుకునేవారు కనిపించరు. సీబీఐ విచారణ వేస్తామని చెప్పిన ప్రభుత్వం మౌనంగా చోద్యం చూస్తోంది. ఈ రాష్ట్రంలో మనిషికో న్యాయం జరుగుతోంది. దౌర్జన్యాలు దోపిడీలకు కేరాఫ్ గా ఆంధ్రప్రదేశ్ మారుతోంది. కోడి కత్తి దాడి జరిగినప్పుడు ఆంధ్రప్రదేశ్ పోలీసులు మీద నమ్మకం లేదని, పక్క రాష్ట్రానికి హుటాహుటిన వెళ్లిన వ్యక్తికి, నేటికీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీసుల మీద నమ్మకం లేకపోవడం అత్యంత శోచనీయం. వీరి దోపిడీ, దౌర్జన్యాలకు చరమ గీతం ప్రజలే పాడాలి. ప్రజలు ఆలోచించాలి, మారాలి. భయపడితే మరింత భయపెట్టే ధోరణి వారిది. ముఖ్యంగా మహిళలు ఈ ప్రభుత్వ అరాచకాలపై నడుం బిగించి పోరాడాలి. కచ్చితంగా జనసిన పార్టీ వారికి అండగా నిలుస్తుంది. ఈ ఆదిపత్య ధోరణికి అహంకారానికి ఎదురు తిరగాలి. ఏ సామాజిక వర్గంలో అయినా ఎవరికైనా అన్యాయం జరిగితే అంతా వెన్నుదన్నుగా నిలవండి... అది సొంత కులంలో ద్రోహం చేసే వారిని పక్కన పెట్టండి. గొడ్డలిలో దూరిన కర్ర.. మొత్తం అడవి నరికేసిందట అన్నట్లు ఉంది ఈ వైసీపీ నాయకుడి తీరు. కులం కన్నా గుణం గొప్పది. అనే బలంగా నమ్మిన వాడిని. కచ్చితంగా అన్ని కులాలకు బలమైన గొంతుకగా పని చేస్తాను.

**కేంద్రం మెడలు వంచుతామని.. వీరు మెడలు వంచుతున్నారు.**

కేంద్రం అందించే రకరకాల నిధులకు సంబంధించి రాష్ట్రం తరపున ఇవ్వాల్సిన మ్యాచింగ్ గ్రాంట్స్ ఇవ్వడం లేదు. ఫలితంగా కేసీ కెనాల్ ఆధునీకరణ లాంటి సాగునీటి ప్రాజెక్టులు సైతం ఆగిపోయాయి. అలాగే రైల్వే లైన్లు నిలిచిపోయాయి. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ఇటీవల ముఖ్యమంత్రిని ప్రధాని మోదీ సొంత కొడుకులా చూసుకుంటున్నారని చెప్పారు. చాలా సంతోషం, మరి అలాంటప్పుడు సొంత కొడుకు రాష్ట్రానికి రావలసిన పోలవరం మీద కానీ ప్రత్యేక హెూదా మీద గాని, ఉక్కు పరిశ్రమ మీద కానీ ఎందుకు మాట్లాడడం లేదు. 28 మంది ఎంపీలను అందించిన రాష్ట్రానికి వైసీపీ చేసిన ప్రయోజనం ఏంటి? ఎంపీలను గెలిపిస్తే కేంద్రం మెడలు పంచుతామని చెప్పిన వైసీపీ నాయకులు మెడలు వంచి మరి దండాలు పెడుతున్నారు. ఎన్నో కేసులు చుట్టూ ఉన్న నాయకుడు ఎలా మెడలు వంచుతాడు.. ఎవరిని అడుగుతాడు..? ఇన్ని కేసులు ఉంటే ధైర్యం ఎక్కడ ఉంటుంది. మాటలు కోటలు దాటడం తప్ప చేసింది ఏదీ లేదు.

**ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా పాలన చేస్తాను**

వచ్చే ఎన్నికల్లో బలమైన మార్పు కోసం ప్రజలు ఆలోచించండి. ప్రతి సామాజిక వర్గానికి సమ ప్రాధాన్యం ఉండాలి అని నేను బలంగా భావిస్తాను. కచ్చితంగా ఆలస్యమైనా అద్భుతమైన మార్పు వస్తుందని నమ్ముతున్నాను. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో జనసేన వైపు చూడండి. ఒక కొత్త మార్పు కోసం ఆలోచించండి. రాయలసీమ ప్రాంతానికి చెందిన చాలామంది ముఖ్యమంత్రులను మీరు చూసి ఉంటారు. వారు చేయలేని అతి గొప్ప పాలనను రాయలసీమతో పాటు ఆంధ్ర రాష్ట్రానికి అందిస్తాను. అన్ని కులాలకు సమ ప్రాధాన్యం ఇవ్వడంతో పాటు వారికి పూర్తిస్థాయి స్వేచ్ఛను కల్పిస్తాం.. వ్యవస్థలను పూర్తి స్థాయిలో బలోపేతం చేస్తాం. పోలీసు, రెవెన్యూ వంటి కీలక శాఖలను ప్రజలకు ఉపయోగపడేలా అద్భుతంగా తయారు చేస్తాం. కచ్చితంగా జనసేన ప్రభుత్వంలో ఒక గొప్ప ఆంధ్రప్రదేశ్ ను చూస్తారని మాట ఇస్తున్నాను." అని శ్రీ పవన్ కళ్యాణ్ గారు హామీ ఇచ్చారు.

# వ్యవసాయం అంటే ఈ ముఖ్యమంత్రికి తెలియదు

(మొదటిపేజీ తరువాయి)

ఇప్పుడు జగన్ పాలన ఎలా ఉంది? ఒక్కసారి ప్రజలు ఆలోచించాలి. ఈ ముఖ్యమంత్రికి వ్యవసాయం గురించి తెలియదు. ఇక్కడ రైతాంగం కేసీ కెనాల్ పై ఆధారపడి వ్యవసాయం చేస్తారు. దాదాపు లక్ష ఎకరాలు సాగు జరుగుతుంటే జిల్లా వ్యాప్తంగా కేవలం 2 వేల మంది కౌలు రైతులకే సీసీఆర్సీ కార్డులు ఇచ్చారు. అది కూడా జగన్ బంధువులకే ఇచ్చుకున్నారు. ఇలాంటి ముఖ్యమంత్రికి కౌలు రైతుల ఆత్మహత్యలకు ఆధారాలున్నాయా అని అడిగే హక్కు ఉందా? రాష్ట్రవ్యాప్తంగా 31 లక్షల మంది కౌలు రైతులు ఉన్నారని చెప్పిన ప్రభుత్వం.. సీసీఆర్సీ కార్డులు ఇచ్చింది మాత్రం లక్ష 41 వేల మందికి మాత్రమే. లక్ష కోట్లు సంపాదించారు... ఆదుకోవచ్చు కదా. భారతదేశంలో ఏ రాజకీయ పార్టీ చేపట్టని విధంగా జనసేన పార్టీ కౌలు రైతు భరోసా యాత్ర చేపట్టింది. అన్నం పెట్టే రైతు కుటుంబాలకు అండగా ఉండాలనే సదుద్దేశంతో తన వంతు సాయం అందించాలని పవన్ కళ్యాణ్ తన సొంత సొమ్ము రూ. 5 కోట్లు విరాళంగా అందించారు. ఆయన కుటుంబం మరో కోటి రూపాయలు ఇచ్చింది. ఎంతోమంది దాతలు ఎంతో గొప్ప మనసుతో కౌలు రైతు కుటుంబాలకు ఆదుకోవాలని విరాళాలు అందించారు. రాజకీయాలకు అతీతంగా జరుగుతున్న ఈ గొప్ప కార్యక్రమాన్ని అడ్డుకోవడానికి కొందరు దుర్మార్గమైన ప్రయత్నం చేశారు. పులివెందుల నియోజకవర్గంలో 45 మంది కౌలు రైతులు చనిపోయారు. బాధిత కుటుంబ సభ్యులను సభకు రానివ్వకుండా గ్రామాల్లో బెదిరింపులకు దిగారు. దాదాపు 19 మందిని సభకు రానివ్వకుండా ఆపగలిగారు. వీళ్ల బెదిరింపులకు భయపడి ఆగిపోయిన వాళ్లలో చాలా మంది నిరుపేదలు ఉన్నారు. తినడానికి తిండి లేనివాళ్లు, ప్రభుత్వ సాయం అందని వాళ్లు ఉన్నారు. పవన్ కళ్యాణ్ నిర్వహించిన సభకు వెళ్తే ప్రభుత్వం నుంచి రావాల్సిన రూ. 7 లక్షలు నిలిపివేస్తామని. బెదిరించి సభకు రాకుండా అడ్డుకున్నారు. సీఎం సొంత జిల్లా అయిన కడప జిల్లాలో ఆత్మహత్యలకు పాల్పడిన 187 మంది కౌలు రైతు కుటుంబాలకు తక్షణమే రూ. 7 లక్షల చొప్పున నష్టపరిహారం అందించాలని జనసేన పార్టీ డిమాండ్ చేస్తుంది. ఇక్కడ నాయకులు తమ ఉనికిని కాపాడుకోవడానికి సీమను అక్షయ పాత్రగా వాడుకుంటున్నారు. కౌలు రైతుల కుటుంబాలు కష్టాలు చూసి చలించి పవన్ కళ్యాణ్ తన సొంత డబ్బును విరాళంగా అందిస్తున్నారు. లక్ష కోట్లు సంపాదించిన జగన్ రెడ్డి దానిలోంచి కొంత సొమ్ము కౌలు రైతు కుటుంబాలకు ఖర్చు చేయవచ్చు కదా" అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ పి.ఎ.సి. సభ్యులు పంతం నానాజీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు బొలిశెట్టి సత్య, చిలకం మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శులు తాతంశెట్టి నాగేంద్ర, ముకరం చాంద్ కార్యక్రమాల నిర్వహణ కమిటీ చైర్మన్ కళ్యాణం శివ శ్రీనివాస్, పార్టీ నేతలు పి.వి.ఎస్.మూర్తి, హసన్ బాషా, పందిటి మల్హోత్రా, వివేక్ బాబు, వేగుళ్ళ లీలాకృష్ణ, శెట్టిబత్తుల రాజబాబు, రాందాస్ చౌదరి, అతికారి వెంకటయ్య, దినేష్, అతికారి కృష్ణ, ఎంపీ రావు, రాట్నాం రామయ్య, కె. సంయుక్త తదితరులు పాల్గొన్నారు.

# వాడవాడలా శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు

**విజయవాడ, (జనస్వరం) :** శ్రీ కృష్ణ జన్మాష్టమి సందర్భంగా జనసేన పార్టీ విజయవాడ నగర అధ్యక్షులు రాష్ట్ర అధికార ప్రతినిధి మరియు పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జ్ పోతిన వెంకట మహేష్ వివిధ వేడుకల్లో పాల్గొనడం జరిగింది. ఈ ఏడాది శ్రీ కృష్ణ జన్మాష్టమి ప్రజలు ఎంతో భక్తి శ్రద్ధలతో ఆనందంగా చేసుకుంటున్నారని, శ్రీకృష్ణ మహా ప్రభు భగవద్గీత బోధించిన విధంగా మనుషులు సన్మార్గంలో ఎలా నడవాలో తెలిపారని, శ్రీకృష్ణ పరమాత్మ ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని ప్రార్థించారు.

1. విజయవాడ కొత్తపేటలోని వేణుగోపాల స్వామి దేవస్థానం కమిటీ ఆహ్వానం మేరకు వేణుగోపాల స్వామి వారి కృష్ణ జయంతి మహెూత్సవ వేడుకల్లో పాల్గొనడం జరిగింది. కమిటీ వారు మహేష్ సాదరంగా ఆహ్వానించి దర్శనం అనంతరం కండువా కప్పి సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

2. కృష్ణ యాదవ సంక్షేమ సంఘం విజయవాడ పశ్చిమ నియోజకవర్గం యూత్ ప్రధాన కార్యదర్శి తుమ్మ



గంటి ఫణీంద్రకుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన కృష్ణ జన్మాష్టమి వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొనడం జరిగింది.

3. ఏకలవ్య నగర్‌లో శ్రీ వేణుగోపాల సేవా సమితి వారి ఆధ్వర్యంలో 7వ శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో నిర్వహించారు నిర్వాహకులు ముగడ దుర్గారావు, కే కొండయ్య గార్ల ఆహ్వానం మేరకు వేడుకల్లో పాల్గొనడం జరిగింది.

4. ఆంధ్రప్రభ కాలనీ సెంట్రల్ నియోజకవర్గంలో త్రైత సిద్ధాంతము ఎన్టీఆర్ జిల్లా విజయవాడ శాఖ వారి ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు నిర్వహించారు నిర్వాహకులు తిరుపతి రావు సత్యం ఆహ్వానం మేరకు వేడుకల్లో పాల్గొనడం జరిగింది.

5. సెంట్రల్ నియోజకవర్గంలో వాంబే కాలనీలో శ్రీ రాధాకృష్ణ సేవా సమితి వారి ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి 8వ వార్షికోత్సవ వేడుకల్లో నిర్వహించారు. నిర్వాహకులు ఆహ్వానం మేరకు వేడుకల్లో పాల్గొనడం జరిగింది.

6. కృష్ణలంక తూర్పు నియోజకవర్గంలో అల్లు పెద్దబ్బాయి అండ్ సన్, వార్ల ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో నిర్వహించారు నిర్వాహకులు అల్లు శశి ఆహ్వానం మేరకు వేడుకల్లో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముదనా స్టాలిన్ శంకర్, పొట్నూరి శ్రీనివాస రావు, రెడ్డిపల్లి గంగాధర్, నల్లబెల్లి కనకారావు, జల్లి రమేష్, బావిశెట్టి శ్రీను, పోలిశెట్టి శివ, ఆలమూరి శ్రీదేవి, మాకిన శ్రీనివాస్, నగేష్ బంగారు నూకరాజు, సోమి మహేష్ పాల్గొన్నారు.

# అర్థరాత్రి దోపిడీ దొంగలా తయారైన అనిల్ కుమార్ యాదవ్

- **ప్రత్యామ్నాయ ఇళ్ళు ఇవ్వకుండా ఒక్క ఇటుకా కూలదన్న అనిల్ మాటలు ఏమయ్యాయి?**
- **గత ప్రభుత్వ సమయంలో సాలుచింతల ప్రజల మధ్య అనిల్ ఆడినది డ్రామా అని తేలిందిగా!**
- **నెల్లూరులో 20 కోట్లు, చెన్నైలో మరో 20 కోట్లు అక్రమంగా దోచుకున్న సొమ్ముతో అనిల్ కుమార్ యాదవ్ కి భవనాలు**
- **పేదల ఇళ్ళ విషయంలో కనీస మానవత్వం లేకుండా ఎమ్మెల్యే అనిల్ ప్రవర్తించారు**
- **మైపాడుగేట్ జాఫర్ సాహెబ్ కాలువ ప్రాంతంలో నిరుపేదల ఇళ్ళ కూల్చివేతపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తిన కేతంరెడ్డి వినోద్ రెడ్డి**



**నెల్లూరు సిటీ, (జనస్వరం) :** నెల్లూరు సిటీ నియోజకవర్గంలో జనసేన పార్టీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న పవనన్న ప్రజా బాట కార్యక్రమం నిర్విరామంగా 92 వ రోజున 51వ డివిజన్ రచ్చమాను వీధి ప్రాంతంలో జరిగింది. మైపాడు గేట్ జాఫర్ సాహెబ్ కాలువ ప్రాంతంలో నిరు పేదల ఇళ్ళను ప్రభుత్వం కూల్చిందన్న సమాచారంతో అక్కడకు చేరుకున్న కేతంరెడ్డి ప్రభుత్వ తీరుపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఈ సందర్భంగా కేతం రెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ నిరుపేదలు తమ పిల్లలతో ఇళ్ళలో నిద్రిస్తున్న సమయంలో అర్థరాత్రి దోపిడీ దొంగల్లాగా వారి ఇళ్ళపై పడి జేసీబీలతో ధ్వం సం చేయడం ఏమి రాజనీతి అని ప్రశ్నించారు. ఈ అర్థరాత్రి కూల్చివేతలో దోపిడీ దొంగల ముఠాకు నాయకుడిలా ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్ వ్యవ హరించారని దుయ్యబట్టారు. పేదల నుండి ఒక్క రూపాయి మాత్రమే తీసుకుని 9 అంకణాల స్థలంలో ఇళ్ళు కట్టించి తాళాలు ఇచ్చిన తర్వాతే ఇప్పుడున్న ఆక్ర మణలను తొలగిస్తామని అనిల్ కుమార్ యాదవ్ మాటివ్వలేదా అని ప్రశ్నిం చారు. తమ ప్రభుత్వం వచ్చాక 9 అంకణాలు కాస్తా 6 అంకణాలుగా మారిం దని, ఇప్పుడు కనీసం ఆ 6 అంకణాల స్థలంలో కూడా ఇళ్ళు కట్టివ్వలేని దౌర్భా గ్య పరిస్థితిలో ప్రభుత్వం ఉందని, ఎటువంటి దారి చూపకుండా పేదలను కట్టు బట్టలతో నిరాశ్రయులను చేసిన ఘనత అనిల్ కుమార్ యాదవ్ కే దక్కిందని అన్నారు. గత ప్రభుత్వ సమయంలో సాలుచింతల ప్రాంతంలో పేదల ఇళ్ళు తొలగిస్తున్నపుడు ఎమ్మెల్యేగాఅనిల్ కుమార్ యాదవ్ చేసిన హడావుడి నిజమని ఇన్ని రోజులుగా ప్రజలు నమ్ముతూ వచ్చారని, అనిల్ మానవతావాది అని అను కున్నారని, కానీ అది ఉత్త డ్రామా మాత్రమే అని, మంచితనం అనే ముసుగు వేసుకుని పేదలంటే ఏమాత్రం కనికరం లేని దొంగ అనిల్ కుమార్ యాదవ్ అనే విషయం నేటితో నెల్లూరు సిటీ ప్రజలందరికీ తెలిసిందన్నారు. మంత్రిగా ఉన్న సమయంలో ప్రజల నుండి దోచుకున్న 500 కోట్లలో 20 కోట్లతో నెల్లూ రులో ఒక బంగాళా, మరో 20 కోట్లతో చెన్నైలో ఒక విల్లాను అనిల్ కుమార్ యాదవ్ కట్టుకున్నారని, కానీ నేడు పేదలను కట్టుబట్టలతో నడిరోడ్డుపై పడేసారని కేతంరెడ్డి ఆరోపించారు. పేదలకు అండగా జనసేన పార్టీ తరఫున నిలుస్తామని, ఈ అరాచక ప్రభుత్వ పాలన మరెంతో కాలం సాగదని, ఎప్పుడు సార్వత్రిక ఎన్నికలు జరిగినా ప్రజలందరూ పవన్ కళ్యాణ్ ని ముఖ్యమంత్రిగా చేసుకునేందుకు సిద్ధంగా ఉన్నారని, పవనన్న ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికీ న్యాయం చేస్తామని కేతంరెడ్డి వినోద్ రెడ్డి ప్రజలకు భరోసా కలిగించారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జనసేన పార్టీలోకి చేరికలు



**విజయనగరం, (జనస్వరం) :** నియోజకవర్గంలో జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలవలస యశస్విని అధ్యక్షతన జనసేన పార్టీ యువ నాయకులు హుసేన్ ఖాన్ ఆధ్వర్యంలో మైనార్టీ నాయకులు సయ్యద్, బుఖారీ, అబ్బాస్, విస్సు, అజయ్, అన్వర్, జానీ, నవీన్, జహంగీర్, ఆబిద్, రాజు, ఫరీద్ మైనార్టీ వీర మహిళలు రోష్ని, హసీనా, హబీబా తదితరులు 50 మంది పార్టీలోకి చేరారు. ఈ కార్యక్రమంలో వీర మహిళ మాతా గాయత్రి, జనసైనికులు చందు, రామ కృష్ణ, భవాని, పండు, రమణ తదితరులు పాల్గొన్నారు.

## సభాపతి ఊర్లో ముంపుకి గురువుతున్న రైతు భరోసా కేంద్రం



**ఆమదాలవలస, (జనస్వరం) :** కలివరం గ్రామంలో ఆమదాల వలస జనసేనపార్టీ ఇంఛార్జి రామ్మోహన్ పర్యటించారు. ఈ సందర్భంగా రామ్మోహన్ మాట్లా డుతూ గత సంవత్సరం నాగావళి నది ఒడ్డున కట్టిన ఆరోగ్య కేం ద్రం పునాదులు గోడలు కూలి పోయింది. ఆయన ఈ నాయ కులుకి ఏమి పట్టనట్టు దాని పక్కనే రైతు భరోసా కేంద్రం నిర్మించారు. దాదాపగా 35 లక్ష లు ప్రజల డబ్బులు వృధా అయ్యిందని మండి పడ్డారు. ఇప్పుడు ఆ రైతు భరోసా కేంద్రం కూడా కోతకు గురైంది. ఇక్కడ కట్టడానికి ఎలా పర్మిషన్ ఇచ్చారు అని ప్రశ్నించారు. దీనికి కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే (సభాపతి), ఎమ్మార్వో, అధికారులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అలాగే నది ఒడ్డున కరకట్టతో పాటు రాయి వేయాలని సూచించారు. లేదంటే ఎప్పటికీ అయిన ప్రమా దం జరగవచ్చు అని ఆవేదన వ్యక్తం చేశారు. కలివరం ప్రజలకి భయందోళన తో ఉన్నారు. కరకట్ట కట్టే వరకు పోరాడుతం అని మాట ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆమదా లవలస జనసేన నాయకులు రాజశేఖర్, బాల మురళి, పైడి ధనుంజయ్, గౌతం, స్థానికులు, కార్యకర్తలు, జనసైనికులు పాల్గొన్నారు.

## కడప జిల్లాలో జనసేనపార్టీ కౌలు రైతు భరోసా యాత్రను విజయవంతం చేయండి



**కడప, (జనస్వరం) :** జనసేన పార్టీ ప్రతిష్టాత్మకం గా ప్రారంభించిన నాలుగవ విడత కౌలు రైతుల భరోసా యాత్రను కడప జిల్లాలోని సిద్దవటం జరుగుతున్న సందర్భంగా గురువారం నాడు చిట్వేల్‌లో మీడియా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా చిట్వేలు జనసేన నాయ కులు మాదాసు నరసింహ, సుధీర్ రెడ్డి, పురం సురేష్, పగడాల శివ మాట్లాడుతూ 161 మంది కౌలు రైతులు ఆత్మహత్య చేసుకోవడం బాధాకరణ మని చనిపోయిన ప్రతి కౌలు రైతుకు పవన్ కళ్యాణ్ స్వయంగా వచ్చి తన చేతు లు మీద లక్ష రూపాయలు ఆర్థిక సాయం అందజే యనున్నారని తెలిపారు. అలాగే రైల్వే కోడూరు నియోజకవర్గంలో 17 మంది ఆత్మహత్య చేసు కోగా చిట్వేలు మండలం లో ఐదు మంది ఆత్మహత్య చేసుకున్నారు. వీళ్ళందరికీ కూడా పవన్ కళ్యాణ్ ఈ నెల 20 తేదీన భరోసా ఇవ్వడం జరుగుతుం దని పేర్కొన్నారు. పవన్ కళ్యాణ్ సహృదయంతో, పెద్ద మనసుతో కౌలు రైతుల ఆత్మహత్య కుటుం బాలకి మీ వంతుగా చేస్తున్నా ఈ సాయం చరిత్ర లో నిలిచిపోతుం దన్నారు. ఎన్నో సందర్భాలలో ఇప్పటివరకు పవన్ కళ్యాణ్ రైతు పడే కష్టాలను ఎలా ఉంటాయో, ఒక సాధారణ మధ్యతరగతి కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తిగా ఎన్నోసార్లు చెప్పారు. రైతు లేనిదే రాష్ట్ర భవిష్యత్తు ఉండదు. చనిపోయిన ప్రతి కౌలు రైతు కుటుంబానికి లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందజేయాలన్న ఆలోచన రాష్ట్ర ప్రజలందరూ స్వాగతిస్తున్నారని పేర్కొన్నారు. ఇప్పటివరకు ఉభయగోదావరి, రాయలసీమలోని అనంతపురం, కర్నూల్ జిల్లాల లో, ప్రకాశం జిల్లాలో కౌలు రైతు భరోసా పూర్తి అయిన తర్వాత ప్రస్తుతం ఆరు విడతగా రాయల సీమలోని ఉమ్మడి కడప జిల్లా రాజంపేట నియోజ కవర్గంలోని సిద్ధవటంలో జరు గుతున్న ఈ కార్యక్రమానికి భారీ సంఖ్యలో జనసేన నాయ కులు, కార్యకర్తలు, వీర మహిళలు భారీగా పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరుతు న్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిట్వేలు జనసేన పార్టీ నాయకులు తుపాకుల పెంచలయ్య, షేక్ రియాజ్ మాదాసు శివ, పగడాల భరత్, మురళీ కృష్ణ, చిరంజీవి, నరసింహ, కడుమూరి నాగరాజా, మాదినేని హరి, నాగిశెట్టి శివకుమార్, తిరుమల శెట్టి హరి, పవన్ రాజు, సువారపు హరి తదిత రులు పాల్గొన్నారు.

## నిబద్ధత గల ప్రతి కార్యకర్తను కాపాడుకుంటాం

### జనసేన నాయకులు గాదె వెంకటేశ్వరరావు



**గుంటూరు, (జనస్వరం) :** కష్టనష్టాలకోర్చి జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆశయ సాధన కోసం నిరంతరం పనిచేస్తున్న జనసైనికు లకు అండగా ఉంటానని గుంటూరు జిల్లా అధ్య క్షులు గాదె అన్నారు. గురజాల నియోజక వర్గం పిడుగురాళ్ల జనసైనికుడు క్రియాశీలక కార్యకర్త యిన క్రోసూరి శ్రీకాంత్ ఇటీవల ద్విచక్రవాహనం ప్రమాదానికి గురై భుజానికి తీవ్ర గాయమైంది. ఈ విషయం తెలుసుకున్న జిల్లా అధ్యక్షులు వెంటనే కేంద్ర కార్యాలయనికి సమా చారం అందించి ఇన్సూరెన్స్ చెక్ త్వరగా వచ్చేలా కృషి చేసారు. జిల్లా అధ్యక్షులు చేతులు మీదుగా క్రోసూరి శ్రీకాంత్‌కు 50 వేల రూపాయల చెక్ ను అందజేశారు. వారికి పార్టీ అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నారదాసు ప్రసాద్, జిల్లా మీడి యా అధికార ప్రతినిధి తవిటి భావన్నారాయనణ, జిల్లా కార్యదర్శిలు అంబటి మల్లి, కాశిం, నియోజకవర్గ ఐటీ కోఆర్డినేటర్ మునగా వెంకట్, మండల అధ్యక్షుడు కామి శెట్టి రమేష్, దాచేపల్లి మండల అధ్యక్షుడు మండపాటి దుర్గా రావు, తోట నరస య్య, మాజీ సర్పంచ్ ద్రోణాదుల అంకారావు, సిరిగిరి మణి కంఠ జన సైనికులు, వీరమహిళలలు పాల్గొన్నారు.

## చెత్తను తొలిగించండి

### జనసేన నాయకులు ఇమ్మడి కాశినాథ్



**మార్కాపురం, (జనస్వరం) :** కొన్ని రోజులుగా చెత్త చెదారం పేరుకొని తీవ్ర దుర్గంధం వెదజల్లు తున్న మార్కాపురం చెరు వు కాలువ సప్లయ్ ఛానల్ ఆగిపో వడంతో దోమలకు ఆవాసంగా మారి పరిసర ప్రాంత ప్రజలు తీవ్ర విష జ్వరాలకు గురి అవుతున్నారు. ఇరిగేషన్ మరియు మున్సిపాలిటీ అధికారుల సమన్వయ లోపం వలన ఈ పరిస్థితి ఏర్పడింది. ఈ ప్రాంతాలలో ఆర్డీఓ కార్యాలయం, ఇరిగేషన్ కార్యాలయం ఉండటం విశేషం. దీనిపై అనేక ధర్నా లు జరిగిన పట్టించుకోని అధికార పార్టీ నాయకులు, వారి యంత్రాంగం. ఈ సమస్య పై మార్కాపురం ఆర్డీఓ లక్ష్మీ శివ జ్యోతి%ు% దృష్టికి తీసుకువెళ్లిన జనసేనపార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంఛార్జ్ ఇమ్మడి కాశీనాథ్. తక్షణమే ఆర్డీఓ స్పందించి తదితర అధికారులతో మాట్లాడి సమస్యను త్వరగా పరిష్కరి స్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ సాధిక్, జిల్లా కార్యదర్శి తిరుమలశెట్టి వీరయ్య, జిల్లా సంయుక్త కార్యదర్శి ఎన్.వి.సురేష్, మార్కాపురం మండల అధ్యక్షులు తాటి రమేష్ మరియు జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతి ఇంట్లోను జాతీయ జెండా ఎగరేద్దాం

### పవనన్న ప్రజాబాటలో కేతంరెడ్డి వినోద్ రెడ్డి



**నెల్లూరు సిటీ, (జనస్వరం) :** నెల్లూరు సిటీ నియోజక వర్గంలో జనసేన పార్టీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న పవనన్న ప్రజా బాట నిర్విరామంగా 90వ రోజున 51వ డివిజన్ స్థానిక ఏబీఎం కాంపౌండ్ ప్రాంతంలో జరిగింది. ఇక్కడ ప్రతి ఇంటికి తిరిగిన కేతంరెడ్డి ప్రజల సమస్య లను విని అండగా ఉంటూ పరిష్కారం దిశగా పోరాడతామని భరోసా కల్పిం చారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం వచ్చి 75 ఏళ్ళు కావడంతో దేశవ్యాప్తంగా ఆజాదీకా అమృత్ మహొత్సవ్ హర్ ఘర్ తిరంగా వేడుకలు ఘనంగా జరుగుతున్నాయన్నారు. అందులో భాగంగా ప్రతి ఒక్కరం మన ఇంట్లో జెండా ఎగురవేసి దేశ సమ గ్రతను, ఔనత్యాన్ని చాటుదామని తెలిపారు. పవనన్న ప్రజాబాట కార్యక్రమం ఇప్పటికి నిర్విరామంగా 90 రోజులు పూర్తయిందని 91వ రోజున ఆగష్టు 15 స్వాతంత్ర దినోత్సవాన సైతం 51వ డివిజన్లో పర్యటిస్తున్నాం అని, ప్రతి ఇంట్లో ఎగురవేసే జెండా పండుగలో పాల్గొంటామని కేతంరెడ్డి వినోద్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జనసేన నాయకులుపై వైసీపీ దాష్టీకం



**ఆత్మకూరు, (జనస్వరం) :** దేశవ్యాప్తంగా స్వాతంత్ర వజ్రోత్సవ సంబరాలు జరుపుకుంటున్నాము. 75 వసంతాల స్వతంత్రాన్ని అపహాస్యం చేస్తూ నెల్లూరు జిల్లా, ఆత్మకూరు నియోజకవర్గం, పెద్ద అబ్బిపురంలో ఒక దురదృష్టకర సంఘ టన జరిగింది. పంచాయతీకి చెందిన నిధులను దుర్వినియోగం చేశారని ప్రశ్నించినందుకు ఇమ్మిడి శెట్టి వెంగయ్య అనే రైతు పొలంలో అధికార పార్టీకి చెందిన మదాందులు 98 మామిడి చెట్లను నరికి వేయడమే కాకుండా, రెండు బోర్లను ధ్వంసం చేయడం జరిగింది. ఈరోజు దురదృష్టకరంగా రాష్ట్రవ్యాప్తం గా విష సంస్కృతి వేళ్ళూనుకుంటుంది. యధా రాజా తదా ప్రజా అన్న చందం గా నాయకుల బాటలో నడవాలి అనుకున్నాడో ఏమో, సిగ్గు ఎగ్గు లేకుండా చేసిన పనికిమాలిన పనికి నవరంధ్రాలు మూసుకొని ఒక మూలన కూర్చోకు ండా, అచ్చోసిన ఆంబోతులా బరితెగించి చెట్లను నరకడమే కాకుండా యదేచ్ఛ గా గ్రామంలోనే తిరగడం ఎంతో విస్మయానికి గురిచేస్తుంది. పోలీస్ శాఖ వారు, ఇప్పటికైనా నిందితుని అరెస్టు చేసి విచారించి బాధితులకు తగిన న్యాయం చేయాలని లేని పక్షంలో జనసేన పార్టీ ఈ విషయమై ఉద్యమిం చవలసి వస్తుందని ఈ సందర్భంగా పోలీస్ శాఖకు ఆత్మకూరు జనసేన పార్టీ తరపున తెలియజేస్తున్నామని నలిశెట్టి శ్రీధర్ తెలిపారు.

## స్వరాజ్య స్థాపనే జనసేన పార్టీ ధ్యేయం

**- జనసేన నాయకులు మత్స పుండరీకం**



**పాలకొండ, (జనస్వరం) :** పార్వతీ పురం మన్యం జిల్లా, పాలకొండ నియోజకవర్గం, వీరఘట్టం మండ లం, నడుకూరు గ్రామంలో జన సేన పార్టీ ఆధ్వర్యంలో డబ్బై ఐదవ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు సభ్యుడు మత్స పుండరీకం మాట్లాడుతూ నా దేశం అమర భారతం మనిషిలోని మూర్ఖత్వాన్ని రూపుమాపి, దైవత్వాన్ని నింపి మనిషిని పునరుజ్జీవింపజేసే అద్భుత శక్తి భారతదేశానికి సొంతం. వివేకానం దుని దేశభక్తి, భగత్ సింగ్ ఆత్మశక్తి, గాంధీజీ ఆశయస్ఫూర్తి.. మరెందరో స్వాతంత్ర్య కోసం పోరాడిన స్వరాజ్య సమరయోధులు కలలు నిజం చేసి సురాజ్య స్థాపనే ధ్యేయంగా జనసేన పార్టీ పనిచేస్తుంది అని, స్వరాజ్య సాధన ఆనాటి సమరయోధుల ఘనత – సురాజ్య స్థాపన ఈనాటి స్వతంత్ర భారత పౌరుల బాధ్యత అని, అదేవిధంగా డబ్బై ఐదవ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భం గా భారతదేశం సాంఘిటిత ఆత్మకి నిదర్శనం హార్ ఘర్ తీరంగా – ఆజాధీ కా అమృత్ మహోత్సవ్ అని మత్స పుండరీకం అన్నారు. అలాగే చింత గోవ ర్ధన్ మాట్లాడుతూ ఆనాటి త్యాగమూర్తులు కలలుగన్న భవ్యభారత్ నిర్మాణానికి యువత పిడికిలి బిగించాలని, దేశ రక్షణ, భద్రత, పురోగతి, శ్రేయస్సు శక్తి వంచన లేకుండా యువశక్తి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కలిపిల్లి సింహచలం, కంటు రాంబాబు, వాన పవన్, కర్నేన సాయి పవన్, బి.పి. నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## మందుబాబుల ఆగడాలకు మహిళలలో భయాందోళనలు

**జనసేన నాయకురాలు దారం అనిత**



**చిత్తూరు, (జనస్వరం) :** రాష్ట్రంలో మందుబాబులు ఆగడాలు రోజురోజుకు శ్రుతి మించుతున్నాయి. విచ్చలవిడిగా బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగు తూ రాకపోకలు సాగించే వారికి ఇబ్బందులు కలిగి స్తున్నారని చిత్తూరు జిల్లా జనసేనపార్టీ ప్రధాన కార్య దర్శి దారం అనిత పేర్కొన్నారు. బడి గుడి అనే భయం లేకుండా విచ్చలవిడిగా ప్రవర్తిస్తున్నారు. మహిళలైతే ఒంటరిగా వెళ్లడా నికి భయపడుతున్నారని, కొన్ని ప్రాంతాలు అయితే బార్లు తరహాలో దారులు నిలయంగా మారాయని వాపోయారు. ఈ మార్గాల్లో జనం రావడానికి భయ పడుతూ ప్రత్యామ్నాయ మార్గాలను వెతు క్కుంటున్నారని తెలిపారు. మద్యం తాగే వారి విచ్చల విడతనానికి అడ్డుకట్ట వేసేవారే లేకపోయారు. అన్నమయ్య వైయస్సార్ జిల్లాలో మందుబాబులు ఆగ డాలకు అడ్డు అదుపు లేకుండా పోయింది. ప్రభుత్వ పాఠశాలలు మైదానాలు, మార్కెట్ యార్డులు బైపాస్ రోడ్లు ఖాళీ ప్రాంతాలను మందుబాబులు తమ అడ్డాగా చేసుకుంటున్నారని, దీనికి కారణం జనావాస ప్రాంతాలలో మద్యం షాపులు ఉండటమే ప్రజల ప్రాణాల తో చెలగాటమాడుతూ ప్రభుత్వం సొమ్ము చేసుకుంటుంది కానీ ప్రజా రక్షణ కోసం ఎటువంటి చర్యలు చేపట్టలేదని మండిపడ్డారు. ఇప్పటిదాకా అయినా స్పందించి ప్రజావాసాల మధ్య మద్యం షాపులు లేకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉందని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు.

# వైసీపీ మంత్రులారా నోరు జాగ్రత్త..!

- జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌ను విమర్శించే అర్హత ఈ దేశంలో ఎవరికీ కూడా లేదు
- కులాల మధ్య చిచ్చు పెడుతున్నది ఎవరు?
- తిరుమలలో రోజా పర్యటనలో దర్శనానికి టికెట్లు టీటీడీ అధికారులే ఇస్తారు, మళ్ళీ వాళ్ళే ప్రశ్నిస్తారు
- రోజా పర్యాటక శాఖ మంత్రి కాదు, పర్యటన శాఖ మంత్రి
- బాల నటుడు గుడివాడ అమర్నాథ్, వృద్ధ నటుడు నారాయణస్వామిలపై ఫైర్
- పదవుల కోసం కాపు కులాన్ని వాడుకుంటాన్నారు
- కాపు పాలక మంత్రులపై జనసేన పార్టీ ఆగ్రహం
- తిరుపతి జనసేన నాయకులు




**తిరుపతి, (జనస్వరం) :** రాష్ట్రంలో వైసీపీ నాయ కులు తుచ్ఛమైన, అశాశ్వతమైన పదవుల కోసం కాపు కులాన్ని వాడుకుంటూ, వైసీపీ పాలక కాపు కుల మంత్రులు కాపు కులానికి మాయని మచ్చగా మారారని, జనసేన పార్టీ తిరుపతి ఇంచార్జ్ కిరణ్ రాయల్ నిప్పులు చెరిగారు. ప్రెస్ క్లబ్ లో గురువా రం మీడియాతో జనసేన పార్టీ నేతలు రాజారెడ్డి, మధుబాబు, రాజమోహన్, బాబ్జి, సుమన్ బాబు, మునస్వామి, కుమార్, దిలీప్ తదితరులతో కలిసి కిరణ్ మాట్లాడుతూ జనసేన పేరు వింటేనే వైసీపీ వణికిపోతున్నదని విమర్శించారు. ఈసారి ఎక్కడ జనసేన అధికారంలోకి వస్తుందేమోనన్న అనుమా నం ఫ్యాన్ పార్టీలో ఉందన్నారు. పదవుల కోసం జగన్‌కి కాపలా కుక్కలులా కాపు మంత్రులు మారా రని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాపు కులాన్ని తాకట్టు పెట్టే హక్కు కాపు మంత్రులకు లేదని హెచ్చరించారు. మంత్రి గుడివాడ అమర్నాథ్ ఏకం గా సినిమాలో బాలనటుడు భరత్ లా జగన్ దగ్గర అవార్డు పొందేందుకు జనసేన కాపులను టార్గెట్ గా చేసుకుని మాట్లాడడంపై కిరణ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కులగజ్జి ఎవరిదని అన్ని కులాలు కలసి జనసైనికులుగా ఏర్పడిన పార్టీ మా జనసేన పార్టీ అని కొనియాడారు, కమ్మ జనసేన అంటూ విమర్శించడం, కమ్మ, కాపుల మధ్య చిచ్చు పెట్టే మంత్రులు అమర్నాథ్, గోరంట్ల మాధవ్ తదితర మంత్రులు రోడ్లపై కనిపిస్తే మహిళలు బుద్ధి చెప్ప డానికి సిద్ధంగా ఉన్నారని ఎద్దేవా చేశారు. బ్లూ ఫిలిం, రికార్డింగ్ డాన్సులు చేయడంలో వైసీపీ మం త్రులు, నేతలకు అవార్డులు ఇవ్వవచ్చునన్నారు. తిరుమలలో రోజా పర్యటనలో దర్శనానికి టికెట్లు టీటీడీ అధికారులే ఇస్తారని, మళ్ళీ వాళ్ళే పట్టిస్తా రని రోజా పర్యాటక శాఖ మంత్రి కాదు, పర్యటన శాఖ మంత్రి అని అన్నారు.

## జనసేన అధినేతను విమర్శించే స్థాయి ఎవరికి లేదు

**జనసేనపార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి**



**ధర్మవరం, (జనస్వరం) :** జనసేనపార్టీ అధినేత పవన్ కళ్యాణ్‌ను విమర్శించే స్థాయి ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రా మిరెడ్డిగా నీకు అర్హత లేదని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి తెలిపారు. ఆయన స్వగృహములో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తమ అధినేత పవన్ కళ్యాణ్ టిడిపి వాళ్ళ పల్లకి మోస్తున్నారని చెప్పడం సరి అయింది కాదని వారి విమర్శలపై ఆయన ఘాటుగా మండిపడ్డారు. నాతో ఢీ కొట్టడానికి టిడిపి జనసేన ఇతర పార్టీలన్నీ కలిసికట్టు గా రావాలంటూ కేతిరెడ్డి పేర్కొన్నారని, ఆయన ఢీకొ ట్టడానికి అన్ని పార్టీలు ఎందుకు? ఒక్క జనసేన పార్టీ చాలు అని సవాల్ విసిరారు. కాపులను, బలిజలను కించపరిచే విధంగా మాట్లాడడం సరైన పద్ధతి కాదని వారు హెచ్చరించారు. వచ్చే ఎన్నికల్లో ఎవరిని ఇంటికి పంపాలో ప్రజలకు తెలుసునని, మీ అరాచకాలు, దౌర్జ న్యాలు, పరిపాలనతో ప్రజలు విసుగు చెందారన్న విష యం ఇప్పటికే బట్టబయలు అయిందని తెలిపారు. పట్ట ణంలో తాను నిర్వహిస్తున్న సేవ్ ధర్మవరం కార్యక్ర మంలో ప్రజల కష్టాలు తెలుసుకుంటున్నానని, ప్రజల నుండి వైసీపీ ప్రభు త్వంపై తీవ్ర వ్యతిరేకత కూడా కనపడుతోందని తెలిపారు. మీ బెదిరింపు లకు భయపడేది లేదని, భవిష్యత్తులో తీవ్ర ఇబ్బందులకు ఎమ్మెల్యే గురవుతారని జోస్యం చెప్పారు. సీఎంకి ఉన్న సిబిఐ కేసులు, మా పవన్ కళ్యాణ్‌కు లేవని, నీతి నిజాయితీ ఉండే వ్యక్తి మా పవన్ కళ్యాణ్ అని తెలిపారు. 2024లో జరిగే ఎన్నిక ల్లో కాపులు తదితర వర్గాల వారు నీకు తగిన గుణపా ఠం చెబుతారని తెలిపారు. ఇప్పటికే రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయిందని, నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వక, రాష్ట్ర ఖజానా ఖాళీ అయిందని, ప్రభుత్వంలోని పలు విభాగాల ఉద్యో గస్తులు కూడా ఎన్నో ఇబ్బందులు పడుతున్న, పట్టించుకున్న పాపాన పోలేదని వారు మండిపడ్డారు. కేతిరెడ్డి నీకు ఆరోగ్యం బాగాలేక గుడ్ మార్నింగ్ ప్రోగ్రాం పేరు తో ఊరంతా తిరుగుతున్నావు. ఎమ్మెల్యే కేతిరెడ్డికి రాబో యే రోజులు మంచి రోజులు కావని వారు హితవు పలికారు.

## జనవాణికి సమస్యలతో రండి

**వినుత కోటా**



**శ్రీకాళహస్తి, (జనస్వరం) :** జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ప్రజా సమస్యల పరిష్కార దిశగా ఏర్పాటు చేసిన జనవాణి కార్యక్ర మం తిరుపతిలో ఈ నెల 21 ఆదివారం జీఆర్ఆర్ కన్వెన్షన్ హాల్ లో నిర్వహించనున్న సందర్భంగా శ్రీకాళహస్తి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంఛార్జి వినుత కోటా మీడి యా సమావేశం స్థానిక నివాస గృహంలో ఏర్పాటు చేశారు. ఆమె మాట్లాడుతూ శ్రీకాళహస్తి నియో జకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పవన్ కళ్యాణ్ దృష్టికి నేరుగా తీసుకుని వెళ్లి, తద్వారా ప్రభుత్వం దృష్టికి మీ సమస్యలు తీసుకుని వెళ్లి పరిష్కారం అయ్యే దిశగా ఒక మంచి అవకాశం, సమ స్య ఎదుర్కొంటున్న వారు నిర్భయం గా ముందుకు వచ్చి పవన్ కళ్యాణ్ ని కలిసే ఏర్పాట్లు చేస్తామని తెలి పారు. ప్రధానంగా గ్రామాలలో మౌలిక వసతులు త్రాగు నీరు, రోడ్లు, డ్రైనేజీ కాలువలు, ఇళ్ళ స్థలా లు, పెన్షన్లు, భూ కబ్జాలు, శ్రీకాళ హస్తీశ్వర స్వామి దేవాలయంలో జరిగే అక్రమాలు, ఇసుక దోపిడీ, కాలుష్యం ఇతరత్రా ఏ సమస్యా అయినా దీర్ఘ కాలంగా పరిష్కారం కానీ సమస్యలు పవన్ కళ్యాణ్ దృష్టి కి తీసుకుని రావచ్చని తెలిపారు. ఆదివారం జరగనున్నట్లు తెలిపారు. సమస్య ఉన్న వారు నిర్భయంగా ముందుకు వచ్చి పవన్ కళ్యాణ్ కి తెలపవచ్చని, ప్రజల నుండి నేరుగా వినతులు పవన్ కళ్యాణ్ స్వీకరించ నున్నారని తెలిపారు. ఈ కార్యక్ర మంలో శ్రీకాళహస్తి మండల అధ్య క్షులు దండి రాఘవయ్య, తొట్టం బేడు మండల అధ్యక్షులు కొప్పల గోపి, నాయకులు చందు చౌదరి, గిరీష్, సురేష్ పాల్గొన్నారు.

## కపాడిపాళెం ప్రాంతంలో డిజిటల్ లైబ్రరీ నిర్మిస్తాం

**నెల్లూరు సిటీ, (జనస్వరం) :** నియోజ కవర్గంలో జనసేనపార్టీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో జరు గుతున్న పవనన్న ప్రజాబాట కార్యక్రమం నిర్విరామంగా 94వ రోజున 51వ డివి జన్ కపాడిపాళెంలోని చెన్నకేశవస్వామి దేవాలయం వీధి, రచ్చమాను వీధి ప్రాం తాలలో జరిగింది. ఇక్కడ ప్రతి ఇంటికి తిరిగి ప్రజాసమస్యలను కనుక్కున్న కేతం రెడ్డి ఆ సమస్యల పరిష్కారానికి తమ వంతు పోరాటం చేస్తామని ప్రజలకు భరోసా కల్పించారు. కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ నెల్లూరు నగర చరిత్ర లో కపాడిపాళెం ప్రాంతానికి ఎంతో ప్రాముఖ్యత ఉందన్నారు. రోజువారీ కూలి పని చేసుకునే వారి నుండి ఉన్నత మైన ప్రభుత్వ ఉద్యోగాల్లో ఉన్న వారి వరకు ఈ ప్రాంతం నిలయంగా మారిం దన్నారు. గతానికి భిన్నంగా నగరంలోని కపాడిపాళెం, సుబేదారుపేట ప్రాంతాలు అభివృద్ధి చెందుతున్నాయని, బడుగు బల హీన వర్గాల ప్రజలు తమ పిల్లల భవి ష్యత్తు గురించి కష్టపడుతూ వారిని ఉన్న త చదువులు, ఉన్నత ఉద్యోగాల వైపు నడిపిస్తున్నారని కేతంరెడ్డి అన్నారు. నెల్లూరు సిటీలో రానున్న ఎమ్మెల్యే ఎన్ని కల్లో ఖచ్చితంగా గెలవబోయేది జనసేన పార్టీనే అని, తాము గెలిచాక ఈ ప్రాంత విద్యార్థులకు, ఉద్యోగుల సౌలభ్యం కోసం అత్యాధునిక డిజిటల్ లైబ్రరీని ఈ ప్రాంతంలో ఏర్పాటు చేస్తామని కేతంరెడ్డి వినోద్ రెడ్డి ప్రజలకు హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# సమస్యల పరిష్కారానికి జనవాణి




- ప్రజా విశ్వాసం కోల్పోతున్న వైసిపి - జనసేన వైపు రాష్ట్ర ప్రజలు
- సమస్యల పరిష్కారానికి జనవాణి
- 21న తిరుపతిలో పవన్ కళ్యాణ్ నిర్వహించబోతున్న జనవాణి కార్యక్రమం
- కష్టాలను, సమస్యలను చెప్పుకోవడానికి బాధిత ప్రజలు తరలిరానున్నారు
- పాత్రికేయుల సమావేశంలో జిల్లా అధ్యక్షులు టి.సి.వరుణ్

**అనంతపురం, (జనస్వరం) :** ఎన్నికల సమయంలో అలవి గాని హామీలిచ్చి వాటిని అమలు చేయలేక, అభివృద్ధిని విస్మరించి ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిన వైసీపీ ప్రభుత్వం పట్ల ప్రజలు తీవ్ర అసహనంతో ఉన్నారు. నీతి నిజాయితీ నిబద్ధత.. అభివృద్ధి పట్ల చిత్తశుద్ధి కలిగిన పవన్ కళ్యాణ్ నేతృత్వంలోని జనసేన వైపు చూస్తున్నారని జనసేన జిల్లా అధ్యక్షులు టి.సి.వరుణ్ అన్నారు. శుక్రవారం అనంతపురం సప్తగిరి సర్కిల్లోని జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైసిపి ప్రభుత్వంలో అభివృద్ధి కనుచూపు మేరలో కనిపించడం లేదన్నారు. నవరత్నాల పేరిట సీఎం వైఎస్ జగన్ ఐదు కోట్ల ఆంధ్రులకు పంగనామాలు పెట్టారని ఎద్దేవా చేశారు. పరిశ్రమలలో తీసుకురాలేక, ఉపాధి అవకాశాలు కల్పించలేక, వ్యవసాయాన్ని గిట్టుబాటు చేయలేక, ధరల స్థిరీకరణకు మూడు వేల కోట్ల హామీని నెరవేర్చలేక వైసిపి ప్రభుత్వం కులాల మధ్య చిచ్చుపెట్టి లబ్ది పొందాలనే కుట్రల యత్నాలకు పవన్ కళ్యాణ్ చరమగీతం పాడుతుండడం చూసి ఓర్వలేక జనసేన పై వైసీపీ ప్రజా ప్రతినిధులు అక్కస్సు వెళ్లగక్కుతున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలోని కౌలు రైతులను ఆదుకునేందుకు సొంత నిధులను వ్యయం చేసి పవన్ కళ్యాణ్ బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తుంటే.. తన సొంత నియోజకవర్గంలోని కౌలు రైతులకు కూడా న్యాయం చేయలేని ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ని విమర్శించడం సిగ్గుచేటన్నారు. ఆర్థిక వనరులను సమకూర్చుకునే సామర్థ్యం లేక రాష్ట్ర ప్రజల నెత్తిన చెయ్యి పెడుతూ అప్పులు తెచ్చి బటన్ నొక్కుతు ంటే.. పసిగట్టిన ప్రజలు వైసిపి ఎమ్మెల్యేల చొక్కాలను పట్టుకుంటున్నారన్నారు. ఈనెల 21న తిరుపతిలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ నిర్వహించే జనవాణి కార్యక్రమానికి రాష్ట్ర నలమూలాల నుంచి వేలాదిగా కష్టాలను తమ సమస్యలను చెప్పుకోవడానికి బాధిత ప్రజలు తరలి రానున్నారన్నారు. పవన్ కళ్యాణ్ పై వ్యక్తిగత దూషణలకు దిగుతున్న ఖబడ్దార్ వైసిపి నేతలూ ఖబడ్దార్.. మీకు గుణపాఠం చెప్పే సమయం ఆసన్నమైందని టి.సి.వరుణ్ ఘాటుగా హెచ్చరించారు. జిల్లా ఉపాధ్యక్షులు అంకె ఈశ్వరయ్య, జిల్లా అధికార ప్రతినిధి సాకే మురళి, నగర ఉపాధ్యక్షులు జక్కిరెడ్డి ఆదినారాయణ, జిల్లా కార్యదర్శి రాప ధనుంజయ్, జిల్లా సంయుక్త కార్యదర్శి విజయ్ కుమార్, ముప్పూరి కృష్ణ, నగర సంయుక్త కార్యదర్శి నెట్టి గంటి హరీష్, నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తాం - ఎమ్మిగనూరు ఇంఛార్జ్ రేఖాగౌడ్



**ఎమ్మిగనూరు, (జనస్వరం) :** రాయలసీమలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్య లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు 21 వ తేదీన ఆదివారం జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ నిర్వహించే జనవాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జనసేన పార్టీ రాష్ట్ర మహిళ సాధికారిక ఛైర్మన్ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జి రేఖాగౌడ్ పిలుపునిచ్చారు. సామాన్యుడి గళం ప్రభుత్వానికి వినిపించేలా రాయలసీమ జిల్లాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను జనవాణి కార్యక్రమంలో పాల్గొని నేరుగా జనసేనపార్టీ అధినేతకు ఇస్తే ప్రజల వద్ద నుంచి వచ్చిన సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకొపోవడానికి జనసేన పార్టీ తరపున ప్రత్యేక యంత్రంగం కృషిచేస్తుందని తెలిపారు. ప్రజలు ఈ నెల 21 వతేది ఉదయం 10 గంటల లోపు జి.ఆర్.ఆర్ కన్వెన్షన్ హాల్ తిరుపతి నందు హాజరై కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## పార్టీలోకి భారీగా చేరికలు



**చంద్రగిరి, (జనస్వరం) :** జనసేన పార్టీ చంద్రగిరి నియోజకవర్గం తిరుపతి రూరల్ మండలం, పేరూరు గ్రామ పంచాయితీకి చెందిన మురళి ఆహ్వానం మేరకు వారి జన్మదిన వేడుకలలో పాల్గొన్నారు. మండల బీ.సి నాయకులు మురళి పీఆర్పీ పార్టీ నుండి ప్రజలకోసం తన గళాన్ని వినిపిస్తూ, ప్రజలకు సేవ చేయాలనే తాపత్రయంతో, జనసేన సభ్యత్వం నమోదు చేసుకొని పవన్ కళ్యాణ్ ఆశయాలు నచ్చి, జిల్లా అధ్యక్షులు హరిప్రసాద్ స్ఫూర్తితో, చంద్రగిరి నాయకులు దేవర మనోహర పోరాటపటిమ నచ్చి పేరూరుజనసేనపార్టీలో పంచాయతీలోని దాదాపు 30 కుటుంబాల ప్రతినిధులు, దళిత నాయకులు విజయ్ ఆయన అనుచరవర్గం స్వచ్ఛందంగా, మురళి తరపున దేవర మనోహర సమక్షంలో చేరారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యదర్శి ఆకేపాటి సుభాషిణి, వీరమహిళ ఆశా, వాకా మురళి, యువరాజ్, శేఖర్, కుమార్, కిషోర్, స్థానిక జనసైనికులు పాల్గొన్నారు.

## జనసైనికునికి అండగా నిలిచిన ఆమదాలవలస జనసేన నాయకులు

**ఆమదాలవలస, (జనస్వరం) :** ఆమదాలవలస నియోజకవర్గం ఆమదాలవలస మండలం కొర్లకోట గ్రామానికి చెందిన జన సైనికుడు ధవళ సీతారాం ఇటీవల ప్రమాదానికి గురి కావడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న నియోజకవర్గ ఇంచార్జీ పేడాడ రామ్మోహన్ రావు వారిని పరామర్శించి, జనసేన పార్టీ ఆ కుటుంబానికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అయితే సీతారాం జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ప్రారంభించిన ఆ పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కలిగి ఉండటంతో రామ్మోహన్ ఆయా భీమా సంస్థల నుండి జనసేన పార్టీ తరపున 37,520 వేల రూపాయలు విడుదల అయ్యేలా బాధ్యత వహించారు. ఈ మొత్తాన్ని చెక్కు రూపంలో ఆ కుటుంబానికి వారి గ్రామంలో స్థానికుల సమక్షంలో అందచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీలో ప్రతి కార్యకర్తకు అన్ని వేళల్లో పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆమదాలవలస రోటరీ క్లబ్ అధ్యక్షులు పాత్రుని.పాపారావు, పేడాడ హేమలత, పాఠశాల ప్రిన్సిపాల్ ప్రతాప్, అప్పల నాయుడు, సరుబుజ్జిలి జడ్పీటీసీ అభ్యర్థి పైడి. మురళీమోహన్, కార్యకర్తలు, జనసైనికులు పాల్గొన్నారు.



## కోలాహలంగా ప్రారంభమైన పవనన్న ప్రజాబాట



**నెల్లూరు సిటీ, (జనస్వరం) :** నెల్లూరు సిటీ నియోజకవర్గంలో జనసేనపార్టీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న పవనన్న ప్రజాబాట కార్యక్రమం నిర్విరామంగా 3, 4, 5, 39, 40, 51 డివిజన్లను పూర్తి చేసుకుని 96వ రోజున 13వ డివిజన్ యలమవారిదిన్నెలో కార్యకర్తల కోలాహలం నడుమ ఘనంగా ప్రారంభమైంది. 13వ డివిజన్ జనసేనపార్టీ కార్పొరేటర్ అభ్యర్థి డివిజన్ నాయకులు పేనేటి శ్రీకాంత్ తప్పెట్లు, బాణాసంచాతో కేతంరెడ్డి వినోద్ రెడ్డికి ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. అనంతరం ఈ ప్రాంతంలో ప్రతి ఇంటికి తిరిగి ప్రజాసమస్యల అధ్యయనం చేసిన కేతంరెడ్డి ఆ సమస్యల పరిష్కారానికి తమవంతు పోరాటం చేస్తామని ప్రజలకు భరోసా కల్పించారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ నెల్లూరు సిటీ నియోజకవర్గంలో బడుగు బలహీన వర్గాల ప్రజలు అత్యధికంగా నివసిస్తున్న ప్రాంతం యలమవారిదిన్నె అని అన్నారు. నగరానికి అతి చేరువలో ఉన్నా కూడా ఈ ప్రాంత అభివృద్ధిని ప్రభుత్వం విస్మరించిందని అన్నారు. నేడు ప్రారంభమైన 13వ డివిజన్ పవనన్న ప్రజాబాట సుమారు 2 వారాల నుండి 20 రోజుల వరకు ఇదే డివిజన్లో కొనసాగుతుందని, డివిజన్లో ఏ ఒక్క ఇంటిని కూడా విస్మరించకుండా ప్రతి ఇంటిని సందర్శించి ప్రజా సమస్యల అధ్యయనం చేసి, వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తూ, పవన్ కళ్యాణ్ ని ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరాన్ని ప్రజలందరికీ వివరిస్తామని కేతంరెడ్డి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేనపార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముత్యాలంపాడు వంతెనకు మరమ్మతులు చేయాలి

**మైలవరం, (జనస్వరం) :** ముత్యాలంపాడులో ఉన్నటువంటి వంతెన ప్రజలకి, వాహనాలు రాక పోకలకి ఇబ్బంది కలుగుతుంది. దీని వలన అందరూ ఇబ్బందికి గురవుతున్నారు. అందువలన వంతెన నిర్మాణాన్ని వెంటనే తక్షణ మరమ్మతులు చేయాలని జనసేన పార్టీ తరపున తెలియజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మైలవరం జనసేన పార్టీ ఇంచార్జ్ అక్కల రామమోహన రావు (గాంధీ), జీ.కొండూరు మండల పార్టీ ప్రెసిడెంట్ వైఎల్. నరసింహారావు, జనసేన నాయకులు ప్రవీణ్, నాగరాజు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## పేస్ సెల్ఫీ విధానాన్ని గిరిజన ప్రాంతాల్లో మినహాయింపు ఇవ్వండి

### జనసేన నాయకులు మాదాల శ్రీరాములు



**అరకు, (జనస్వరం) :** అల్లూరి సీతారామరాజు జిల్లాలో గిరిజన ప్రాంతంలో పూర్తిస్థాయిలో నెట్ వర్క్ ఏర్పాటు చేసే వరకు పేస్ సెల్ఫీ విధానాన్ని అమలు చేయడం సరైన పద్ధతి కాదని శ్రీరాములు తెలిపారు. వెంటనే పేస్ సెల్ఫీ విధానాన్ని గిరిజన ప్రాంతంలో నిలిపివేయ్యాలని, నెట్ వర్క్ లేని చోట పేస్ సెల్ఫీ విధానాన్ని ఎలా అమలు చేశారని మండిపడ్డారు. ముందు అల్లూరి జిల్లాలో నెట్ వర్క్ సమస్య తీర్చి, మండల కేంద్రం దాటితే ఎక్కడ ఫోన్ సిగ్నల్స్ పని చేయనప్పుడు పేస్ సెల్ఫీ విధానం ఎలా అమలు చేస్తున్నారో అధికారులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. సిపిఎస్ అమలు కోసం ఉద్యమం చేస్తున్నారనే ఉద్దేశంతోనే ఉపాధ్యాయులు మీద కక్ష కట్టిందని, ప్రభుత్వం కేవలం ఉపాధ్యాయలను టార్గెట్ చేసి ఇబ్బంధులు చేయడం సరైన పద్ధతి కాదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఇప్పటికైనా గిరిజన ప్రాంతపు నెట్వర్క్ సమస్య ప్రభుత్వం గుర్తించాలి. సమస్యలు పరిష్కరించండి అని ప్రభుత్వాన్ని వేడుకుంటున్న సమయంలో ప్రభుత్వం కొత్త సమస్యను సృష్టించి ఉపాధ్యాయులను గందరగోళాన్ని చేసి ఇబ్బంది పెడుతున్న ప్రభుత్వం ఇప్పుడు అమలు చేసిన పేస్ సెల్ఫీ విధానాన్ని వెంటనే నిలిపి వేయాలని జనసేనపార్టీ తరపున డిమాండ్ చేయడం జరిగింది.

## నారాయణ విద్యాసంస్థల తీరుపై నిరసన

**తెలంగాణ, (జనస్వరం) :** జనసేన విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు సంపత్ నాయక్ ఆదేశాలతో రామంతపూర్ నారాయణ జూనియర్ కళాశాల ఛైర్మన్ సర్టిఫికెట్లు ఇవ్వకుండా పెట్టి ఇబ్బందులకు తట్టుకోలేక ప్రిన్సిపాల్ రూమ్ లో విద్యార్థి సాయి ఒంటికి నిప్పు పెట్టుకొని ఆత్మహత్యకు పాల్పడడం జరిగింది.

ఆ విద్యార్థికి న్యాయం చేయాలని నారాయణ విద్యా సంస్థల ఛైర్మన్ ను జనసేనపార్టీ విద్యార్థి విభాగం డిమాండ్ చేయడం జరిగింది.

అలాగే జనసేన విద్యార్థి విభాగం నాయకులు గ్రేటర్ హైదరాబాద్ ప్రెసిడెంట్ మహేష్ పెంటల, జనరల్ సెక్రటరీ లు తోరం సూర్య, దార ప్రణీత, కమిటీ మెంబర్స్ రాజేష్, మనీష్, శ్రీనివాస్ చెనిగెల, పృథ్వీరాజ్ లను నిరసనలు తెలియజేయడంతో పోలీసులు అరెస్టు చేసి మలక్ పేట్ పోలీస్ స్టేషన్‌కి తరలించడం జరిగింది.

# వైసీపీ నాయకులవి బ్రిటీషర్ల ఆలోచనలు

- విభజించు పాలించు సిద్ధాంతం అమలు చేస్తున్నారు
- కులాల మధ్య చిచ్చుపెట్టి లబ్ధి పొందాలన్నదే వైసీపీ లెక్క
- ఐటీ పాలసీ గురించి మాట్లాడాల్సిన మంత్రికి కులాలతో ఏం సంబంధం
- అన్ని వర్గాలు వైసీపీని వర్గ శత్రువుగా చూస్తున్నాయి
- ముఖ్యమంత్రి కులానికి మంత్రి అమర్నాథ్ బంట్రోతు ఉద్యోగం చేస్తున్నారు
- రాష్ట్రం నుంచి రూ. 10 లక్షల కోట్ల పెట్టుబడులు తరలిపోయాయి
- రాష్ట్రంలో 32 లక్షల మంది నిరుద్యోగులుంటే.. 2 వేల ఉద్యోగాలిచ్చామని గొప్పలుపోతున్నారు
- ప్రజల డైరెక్షన్లో ప్రజల కోసం పని చేసే నాయకుడు పవన్ కళ్యాణ్
- మీడియా సమావేశంలో జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధి పోతిన వెంకట మహేష్




**విజయవాడ, (జనస్వరం) :** వైసీపీ నాయకుల్లో బ్రిటీష్ రక్తం ప్రవహిస్తోందని... వారి ఆలోచనలు, పని తీరు మొత్తం కులాల మధ్య చిచ్చు పెట్టు.. విభజించి పాలించు అనే ధోరణిలో ఉన్నాయని జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పోతిన వెంకట మహేష్ ఆరోపించారు. బ్రిటీష్ డీఎన్ఏ ఎక్కించుకున్న వైసీపీ పార్టీ కులాల మధ్య గొడవలు పెట్టి రాజకీయ లబ్ది పొందాలని చూస్తోందన్నారు. కమ్మ, కాపుల మధ్య చిచ్చుపెట్టేందుకు మంత్రి గుడివాడ అమర్నాథ్ ఇష్టారాజ్యంగా మాట్లాడుతున్నారని తెలిపారు. పెట్టుబడులు, ఐటీ పాలసీల గురించి మాట్లాడాల్సిన మంత్రి కులాల గురించి మాట్లాడడం ఏంటని నిలదీశారు. మంత్రి పదవి చేపట్టిన 150 రోజుల్లో ఆయన 150 మందికైనా ఉద్యోగాలు ఇచ్చారా? అని ప్రశ్నించారు. జనసేన పార్టీ కులాల్ని కలపాలి, మతాల్ని గౌరవించాలనే సిద్ధాంతం మీద ముందుకు వెళ్తుందన్నారు. రాష్ట్రంలో ఏ సమస్య వచ్చినా స్పందించే ఏకైక నాయకుడు పవన్ కళ్యాణ్ అన్న సంగతి గుర్తు పెట్టుకుని మాట్లాడాలని హితవు పలికారు. బుధవారం విజయవాడ వన్ టౌన్ లోని జనసేన పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోతిన మహేష్ మాట్లాడుతూ "జనసేన పార్టీ అంటే ఒక మార్పుకి సంకేతం. పవన్ కళ్యాణ్ సమాజంలో మార్పు కోసం.. అన్ని కులాలు, మతాల్ని కలిపి ఉంచాలని నిత్యం తపన పడతారు. అంతా బాగుండాలని కోరుకుంటారు. కష్టాల్లో ఉన్న ప్రజల కన్నీరు తుడిచే లక్ష్యంతో పని చేస్తారు. పవన్ కళ్యాణ్ కేవలం ప్రజల డైరెక్షన్‌లోనే ప్రజల కోసం పని చేస్తారు. మరెవరి డైరెక్షన్ లోనూ పని చేయరు. సామాజికవర్గాల మధ్య చిచ్చు పెట్టి.. ప్రజల మధ్య అడ్డుగోడలు కట్టి.. కొన్ని కులాలను వర్గ శత్రువులుగా మార్చేందుకు ఆయన పార్టీ పెట్టలేదు. ఏ రోజూ కూడా ఆ విధంగా పార్టీని ముందుకు తీసుకువెళ్లలేదు. మాలాంటి బలహీన వర్గాలకు అధిక ప్రాధాన్యత ఇచ్చిన పార్టీ జనసేన పార్టీ.

**- వైసీపీ నాయకులే అమర్నాథ్ రెడ్డి అని పిలుస్తున్నారు**

ఒక సామాజిక వర్గాన్ని వర్గ శత్రువుగా చూపి రాష్ట్ర అభివృద్ధిని సర్వనాశనం చేసిన పార్టీ వైసీపీ. ముఖ్యమంత్రి జగన్ రెడ్డి వారి దుర్మార్గపు పాలన వల్ల ఆ పార్టీని అన్ని సామాజిక వర్గాలు శత్రువుగా భావిస్తున్నాయి. బీసీలకు 10 శాతం రిజర్వేషన్లు తీసేసినందుకు, 18 వేల మంది బీసీ సోదర సోదరీమణులకు స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రాతినిధ్యం లేకుండా చేసినందుకు వైసీపీని బీసీలు శత్రువుగా భావిస్తున్నారు. ఎస్సీ ఎస్టీల రక్షణ కోసం తీసుకువచ్చిన చట్టాన్ని వారి మీదే ప్రయోగిస్తున్నందుకు ఆ రెండు వర్గాలు వైసీపీని శత్రువుగా చూస్తున్నారు. ముస్లింల దర్గా మాన్యాలు, వక్ఫ్ బోర్డు మాన్యాలు కాజేయడంతోపాటు ఆ వర్గాల మీద అనేక రకాలుగా దాడులు చేస్తున్నందుకు మైనారిటీలు ఆ పార్టీని శత్రువుగా భావిస్తున్నారు. ప్రజల్ని పక్కదారి పట్టించాలి. కాపు, కమ్మ కులాల మధ్య చిచ్చు పెట్టాలనే ఉద్దేశంతోనే మంత్రి గుడివాడ అమర్నాథ్ ఇష్టారాజ్యంగా మాట్లాడుతున్నారు. వైసీపీ నాయకులే అతన్ని అమర్నాథ్ రెడ్డి అని పిలుస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని నడిపిస్తున్న వర్గం వద్ద బంట్రోతు పని చేస్తున్నందునే నిన్ను ప్రజలు ఆ కులానికి చెందిన వ్యక్తిగా భావిస్తున్నారు. నా పేరు గుడివాడ అమర్నాథ్ అని మీటింగులు చెప్పుకున్న మాట వాస్తవం కాదా? ప్రజలకు సమాధానం చెప్పాలి.

**- రికార్డింగు డాన్సులకే పనికొస్తారు**

మంత్రిగా అమర్నాథ్ రెడ్డి ఐటీ పాలసీ గురించి మాట్లాడాలి.. మంత్రి అయిన తర్వాత 150 రోజుల్లో కనీసం ఒక్కసారైనా ఐటీ పాలసీ గురించి మాట్లాడారా? రాష్ట్రానికి ఎన్ని కోట్ల పెట్టుబడులు తెచ్చారు? ఎన్ని పరిశ్రమలు తెచ్చారు? సేవా రంగాన్ని ఎంత అభివృద్ధి చేశారు? ఎంత మందికి ఉద్యోగాలు ఇచ్చారో శ్రీ గుడివాడ అమర్నాథ్ రెడ్డి చెప్పాలి? మీకు పదవి వచ్చిన 150 రోజుల్లో 150 ఉద్యోగాలిచ్చారా? అతగాడు రికార్డింగ్ డాన్సులు, ఎడ్ల బండ్ల మీద స్టెప్పులు వేయడానికి తప్ప మీరు మంత్రిగా పనికి రారన్న సంగతి రాష్ట్ర ప్రజలకు అర్ధం అయిపోయింది.

**- సీఎం సమీప బంధువుల వీడియోలు బయటకు రావు**

పవన్ కళ్యాణ్ మీద విమర్శలు చేసే ముందు జగన్ రెడ్డి మొన్నటి ఢిల్లీ పర్యటనలో ఏ సామాజికవర్గం నాయకులతో గదుల్లో కూర్చుని భోజనం చేశారో తెలుసుకోండి. మిగిలిన సామాజకవర్గాల ఎంపీలు దణ్ణాలు పెడుతూ గుమ్మం బయట నిలబడలేదా? దీనికి వైసీపీ ఏం నేతలు సమాధానం చెబుతారో చెప్పండి. కేవలం ముఖ్యమంత్రి సామాజికవర్గం నాయకులు మాత్రమే ఆయనతో గదిలో కూర్చుంటే.. మిగిలిన ఎంపీలు బయట నిలబడి ఆత్మ వంచన చేసుకున్న మాట వాస్తవం కాదా? నీలి చిత్రాల వీడియోలు కాపులవి, కురబలవే బయటకు వస్తున్న మాట వాస్తవం కాదా? అంబటి, అవంతి, మాధవ్ లవి మాత్రమే ఎందుకు బయటకు వస్తున్నాయి. విశాఖలో తిరుగుతున్న నెల్లూరు తాత వీడియోలు ఎక్కడైనా బయటకు వచ్చాయా? తాడేపల్లిలో ఉండే ముఖ్యనేత.. మహిళల పట్ల ఆయనకుండే బలహీనతలు ఎక్కడైనా బయటకు వచ్చాయా? ముఖ్యమంత్రి గారి సమీప బంధువులవి అయితే బయటకు రావా? దీని మీద ఎవరూ మాట్లాడరా? కాపులు, కురబల మీద బురద చల్లుతారు. ముఖ్యమంత్రి సమీప బంధువులవి అయితే బయటకు రాకుండా జాగ్రత్త పడతారా? ఇదెక్కడి న్యాయం. దమ్ముంటే దీని మీద మాట్లాడండి. వైసీపీ అనే ఒక దుర్మార్గమైన పార్టీకి కొమ్ము కాస్తే చివరికి బలయ్యేది బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలే.

**- పవన్ కళ్యాణ్‌ని చూసి భయపడుతున్నారు**

రాష్ట్రంలో ఏ సమస్య వచ్చినా స్పందిస్తున్న ఒకే ఒక్క నాయకుడు పవన్ కళ్యాణ్. నాలుగు నెలలుగా పవన్ కళ్యాణ్ మీద వైసీపీ విమర్శలు, దాడులు పెరిగిపోయాయి. ఆవిర్భావ సభ విజయవంతం కావడం, కౌలు రైతు భరోసా యాత్ర, జనవాణి కార్యక్రమాలకు అపూర్వ ఆదరణ రావడంతో... భయం పుట్టి వైసీపీలో వణుకు మొదలైంది. ప్రజా సమస్యల పరిష్కారం కోసం పవన్ కళ్యాణ్ నిత్యం ప్రజల్లో మమేకమవుతున్నారు. పవన్ కళ్యాణ్‌కి ఆదరణ పెరిగిందని సర్వేలు చెబుతుంటే వైసీపీ నేతలు భయపడుతున్నారు. కులాల మధ్య చిచ్చు పెడితే ఆ కాష్టంలో కాలిపోయేది వైసీపీనేనని ఆ పార్టీ నేతలు గుర్తు పెట్టుకోవాలి.

**- అన్నింటా అగ్రతాంబూలం ఆయన కులానిదే కాదా?**

నిన్న మంత్రి అమర్నాథ్ మరో మాట సెలవిచ్చారు. జగన్ రెడ్డి పెట్టుబడులు బాగా తెచ్చారంట.. 2 వేల ఉద్యోగాలు వచ్చాయంట.. రాష్ట్రంలో 32 లక్షల మంది నిరుద్యోగులు ఉంటే ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇచ్చిన ఉద్యోగాలు కేవలం 2 వేలు మాత్రమే. మూడేళ్లలో రాష్ట్రం నుంచి పారిపోయిన పరిశ్రమలు, పెట్టుబడులు ఎంతో తెలుసా? సేవారంగం ఎంత నష్టపోయిందో తెలుసా? వీటన్నింటి మీదా వైసీపీ ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలి. మూడేళ్లలో రూ. 10 లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రం నుంచి ఇతర రాష్ట్రాలకు మరలిపోయిన మాట వాస్తవం కాదా? ఉద్యోగాలు లేక చాలా మంది ఇతర రాష్ట్రాలకు వలస పోయిన మాట వాస్తవం కాదా? ఈజ్ ఆఫ్ డూయింగ్, డెవలప్మెంట్ ఇండికేటర్లు పట్టించుకోకుండా.. దోచుకోవడం, రాజకీయ ప్రత్యర్ధుల మీద కక్ష సాధింపుల కారణంగా ఎన్నో పెట్టుబడులు రాష్ట్ర విడిచి వెళ్లిన మాట వాస్తవం కాదా? ఏషియన్ పల్ప్, అధానీ డేటా సెంటర్, లులూ గ్రూప్, కియా అనుబంధ పరిశ్రమలు వెళ్లిపోయిన మాట వాస్తవం కాదా? రాష్ట్రంలో సింగపూర్ స్టార్టప్ కంపెనీలు ఎక్కడున్నాయి? 150 రోజులు మంత్రిగా ఉండి కనీసం 150 మందికి ఉద్యోగాలివ్వలేని మీరు శ్రీ పవన్ కళ్యాణ్ గారి గురించి మాట్లాడతారా? మీకు సిగ్గుందా? రూ. 10 లక్షల కోట్ల పెట్టుబడులు ఇతర రాష్ట్రాలకు తరలిపోతే దాని గురించి మాట్లాడకుండా జనసేన గురించి, కులాల గురించి మాట్లాడడం దారుణం. నామినేటెడ్ పదవుల్లో 80 శాతం ముఖ్యమంత్రి సామాజికవర్గానికి ఇచ్చిన మాట వాస్తవం కాదా? దాని గురించి మాట్లాడే దమ్ము మీకు ఉందా? యూనివర్శిటీల్లో 12 మంది వైస్ ఛాన్సలర్ పోస్టులు ఉంటే పది సీఎం సామాజికవర్గానికి ఇచ్చుకున్న మాట వాస్తవం కాదా? 8 విప్ పదవుల్లో నాలుగు ఆయన వర్గానికి ఇచ్చుకోలేదా? యూనివర్శిటీ ఈసీ మెంబర్లు, వ్యవసాయ కమిషన్లో, ప్రైవేటు వర్శిటీల్లో ఆయన సామాజక వర్గానికి అగ్రతాంబూలం వాస్తవం కాదా?

**- మోసపోయిన రెడ్లకు అండగా పవన్ కళ్యాణ్**

మన వాడే కదా అని రాయలసీమ రెడ్లు శ్రీ జగన్ రెడ్డికి మద్దతు ఇచ్చారు. ఈ రోజున నష్టపోయిన వారిలో కూడా ఎక్కువ మంది రెడ్డి సామాజకవర్గం వారే ఉన్నారు. బయటకు చెప్తే ప్రాణం పోతుంది చెప్పకపోతే మానం పోతుందని వారంతా మధనపడుతున్నారు. వైసీపీ పాలకుల చేతిలో మోసపోయిన రెడ్డి సామాజికవర్గానికి పవన్ కళ్యాణ్ అండగా నిలబడతారు. కాపు సామాజికవర్గంలో పుట్టి కాపుల్ని అమ్మేస్తున్న గుడివాడ అమర్నాథ్, అంబటి రాంబాబు, దాడిశెట్టి రాజా, పేర్ని నానిలు కాపు కుల ద్రోహులు. పదే పదే కులాల మధ్య చిచ్చు పెట్టి మీరు కాపు సామాజిక వర్గాన్ని ఎవరికి అమ్ముతున్నారో సమాధానం చెప్పాలి. పవన్ కళ్యాణ్‌తో కలసి నడవడానికి అన్ని వర్గాల ప్రజలు సిద్ధంగా ఉన్నారు. కాపుల్లో మెజారిటీ వర్గం పవన్ కళ్యాణ్‌కి అండగా ఉన్నారన్న విషయం వైసీపీకి తెలిసే కులాల మధ్య చిచ్చుపెడుతూ ఉన్నారు. ఆ పని మానకుంటే అన్ని వర్గాల ప్రజలు మిమ్మల్ని పాతేసే రోజులు దగ్గర్లోనే ఉన్నాయి. రాష్ట్ర రాజకీయాల్లో రాబోయే రోజుల్లో జనసేన పార్టీయే గేమ్ ఛేంజర్.

# సుగాలి ప్రీతికి న్యాయం జరిగి తీరాలి

- సుగాలి ప్రీతి కుటుంబానికి అన్యాయం జరిగి నేటికి ఐదేళ్లు
- సుగాలి ప్రీతి తల్లిదండ్రుల్లా పోరాడే శక్తి కొందరికే ఉంటుంది
- వారి పోరాటం అనితర సాధ్యం

**కర్నూలు, (జనస్వరం) :** రాష్ట్రంలో సుగాలి ప్రీతి కేసులోని నిందితులను కాపాడడానికి ఇప్పటికీ విశ్వప్రయత్నాలు చేస్తూనే ఉన్నాయి. అమ్ముడు పోయిన వ్యవస్థలు, వ్యక్తులు. వైసిపి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు, టిడిపి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఆత్మహత్య చేసి చంపిన దోషులను వెనుకకు వేసుకోస్తుందని విమర్శించిన జగన్మోహన్ రెడ్డి వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సుగాలి ప్రీతికి న్యాయం చేస్తామని చిలుక పలుకులు పలికారు. తీరా అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ కేసు పక్కదారి పట్టించారు. కనీసం సుగాలి ప్రీతి తల్లిదండ్రులు సీఎం జగన్ రెడ్డి అపాయింట్మెంట్ కోసం ఎన్నిసార్లు ఆఫీస్ చుట్టూ తిరిగి తిరిగి అలిసిపోయి, సుగాలి ప్రీతికి న్యాయం ఎవరు చేయరాని అర్థం చేసుకున్న సుగాలి ప్రీతి తల్లిదండ్రులు పవన్ కళ్యాణ్‌ని కలిసి మీరు ఎలాగైనా మా కూతురికి న్యాయం చేకూర్చాలని మాకు రాష్ట్ర పోలీసులపై నమ్మ కం లేదు కనుక సిబిఐ ఎంక్వైరీ చేస్తే నిజాలు బయటికి వచ్చి అసలైన దోషులకు శిక్ష పడుతుందని సుగాలి ప్రీతి తల్లిదండ్రులకు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కర్నూలు కు వస్తున్నారని తెలుసుకొని హుటా హుటిన జీవో పాస్ చేసి జగన్ రెడ్డి, తన సామాజిక వర్గాన్ని చెందిన వారిని కాపాడుకోవడం కోసం ఈ కేసు విషయంలో మాట తప్ప ని మడమ తప్పని జగన్ రెడ్డి మాట తప్పి మడమ తిప్పి చేతులు దులుపుకుంటున్నారని జగన్ మోహన్ రెడ్డికి నిజంగా మహిళలపై ఎలాంటి చిత్తశుద్ధి ఉన్నా ఇప్పటికైనా సుగాలి ప్రీతి తల్లిదండ్రులకు న్యాయం చేయాలని దోషులపైన, కర్నూల్ కట్టమంచి రామలింగారెడ్డి, స్కూల్ యజమాన్యం, మానవ మృగాలు, వి జనార్దన్ రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి, దివాకర్ రెడ్డిచే ఆత్మహత్యకు గురైన ప్రీతి తల్లిదండ్రులకు న్యాయం జరగాలంటే దోషులకు శిక్ష పడాలి. మరో ఆడపిల్లపై ఇలాంటి ఆగత్యానికి పాల్పడకుండా ఉండే విధంగా శిక్ష పడాలని కోరుతున్నామని తెలిపారు.



# ఫేస్ యాప్ తక్షణమే రద్దు చేయాలి

**అనంతపురం జిల్లా జనసేనపార్టీ ఉపాధ్యక్షులు లాయర్ కుంటిమద్ది జయరాం రెడ్డి**




**అనంతపురం, (జనస్వరం) :** రాష్ట్రంలో ఉపాధ్యాయుల కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫేస్ యాప్ తక్షణమే రద్దు చేయాలి. ప్రజలు పన్ను రూపంలో కట్టిన సొమ్మును లక్షల రూపాయలు జీతాలుగా తీసుకుంటున్న ప్రభుత్వ సలహాదారులకు, ప్రజా ప్రతినిధులకు ఫేస్ అప్ ఎందుకు ప్రవేశం పెట్టరు? ప్రభుత్వ ఉద్యోగులు అవినీతికి పాల్పడితే అవినీతి యాప్ ప్రవేశపెట్టారు. అవినీతి చేస్తే ప్రజా ప్రతినిధులకు అవినీతి యాప్ ఎందుకు ప్రవేశ పెట్టరు? ఎన్నికల ముందు పాదయాత్రలో ప్రభుత్వ ఉద్యోగులకు చేతకాని హామీలు సీపీఎస్ రద్దు, న్యాయమైన పీఆర్సీ అమలు చేస్తాం, కాంట్రాక్ట్ ఉద్యోగులకు పర్మినెంట్ చేస్తాం, ఔట్సోర్స్ ఎంప్లాయ్ రెగ్యులరైజేషన్ చేస్తాం, నిరుద్యోగులకు అన్ని ప్రభుత్వ శాఖలో ఖాళీలను భర్తీ చేస్తాం, ఇలాంటి అనేకమైన హామీలు ఇచ్చి నేడు నెరవేర్చడానికి చేతకాక ప్రభుత్వ ఉద్యోగులను యాప్ లా పేరుతో బెదిరించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ప్రభుత్వ ఉద్యోగులు తమ న్యాయమైన డిమాండ్లు తీర్చమంటే బలవంతంగా ఒత్తిడికి గురి చేస్తూ, దౌర్జన్యంగా బెదిరిస్తూ ఉద్యోగులని ఏదో ఒక విధంగా ప్రభుత్వం తమ చెప్పు చేతుల్లో పెట్టుకోవాలని చూస్తా ఉంది. స్కూల్ పిల్ల లు వారి తల్లిదండ్రుల మనోగతానికి, అభిప్రాయాలకు వ్యతిరేకంగా కొత్త విద్యా విధానం పేరుతో ప్రభుత్వ బడు లను విలీనం చేస్తూ విద్యా వ్యవస్థను సర్వనాశనం చేస్తు న్నారు. ఏదో విధంగా ప్రభుత్వ ఉద్యోగులని మరీ ముఖ్యం గా ప్రభుత్వ ఉపాధ్యాయులు పైన ఒత్తిడి తెచ్చి ఉపాధ్యాయులను తమ చొప్పు చేతులో పెట్టుకొని ప్రభుత్వం తమ పబ్బం గడుపుకోవాలని చూస్తూ ఉంది. ప్రభుత్వ ఉపాధ్యాయులు కోసం ప్రవేశపెట్టిన ఫేస్ యాప్ ని తక్షణమే ఉపసంహరించుకోకపోతే ప్రభుత్వ ఉపాధ్యాయుల తరఫున ఉద్యమం చేసి ప్రభుత్వ మెడలు ఉంచుతామని హెచ్చరిస్తున్నామని తెలిపారు.